పులివెందులకు చేరుకున్న మాజీ సీఎం జగన్

విశాలాంధ్ర-పులివెందుల: మాజీ సీఎం జగన్ కడప జిల్లాలో మూడు రోజుల పర్యటనకు మంగళవారం ఆయన పులివెందు ల చేరుకున్నారు. బెంగళూరు నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో బయలుదేరి భాకరాపురంలోని హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. ఆయనకు కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, మాజీ ఎమ్మెల్యేలు రఘురామిరెడ్డి, సుధీర్‌కుమార్ రెడ్డి, గడికోట శ్రీకాంత్‌రెడ్డి, బద్వేల్ మాజీ ఎమ్మెల్యే సుధా, జెడ్పీ చైర్మన్, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ వైయస్ మనోహర్ రెడ్డి, సతీష్‌కుమార్ రెడ్డిలతో పాటు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. అనంతరం ఆయన నేరుగా తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బర్ నిర్వహించారు. ప్రజలు నుంచి వినతులు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా పులివెందుల డిఎస్పి మురళినాయక్ ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం, 2 సెప్టెంబర్ 2025 | 8 పేజీలు

అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది.

..మిగతా 2లో

పెన్షన్ డబ్బులతో సచివాలయ లైన్‌మెన్ పరార్

విశాలాంధ్ర-మదనపల్లె: వృద్ధులు, వికలాంగులకు ప్రభుత్వం అందజేసే పింఛన్ డబ్బులతో సచివాలయ ఉద్యోగి పరారైన సంఘటన సోమవారం కురబలకోట మండలంలో చోటు చేసుకొంది. కురబలకోట ఎంపీడీఓ గంగయ్య తెలిపిన సమాచారం మేరకు.. అంగళ్లుకు చెందిన వెంకటేష్ కురబలకోట మండలం, తెట్టు సచివాలయంలో లైన్ మెన్‌గా పనిచేస్తున్నాడు. కాగా ఎన్టీఆర్ భరోసా సామజిక పింఛన్ల పంపిణీలో భాగంగా తెట్టు దళితవాడను వెంకటేష్‌కు అప్పగించారు. 80మందికి పైగా లబ్ధిదారులకు రూ.4.90లక్షల సోమవారం ఉదయం పంపిణీ చేయాల్సి ఉంది. అయితే డబ్బు తీసుకొన్న వెంకటేష్ పంపిణీ చేయకుండా పరారైనట్లు అధికారులు నిర్ధారించారు. ఈ విషయాన్ని జిల్లా అధికారులకు ఇప్పటికే సమాచారం ఇచ్చామని, తదుపరి పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఎంపీడీఓ వెల్లడించారు. లబ్ధిదారులకు పింఛను పంపిణీకి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

- తెలుగు వారికి పెన్షన్ పరిచయం చేసింది ఎన్టీఆరే
- 30ఏళ్ల క్రితమే ఉమ్మడి రాష్ట్రానికి సీఎంని.. ఏనాడూ విశ్రమించ లేదు
- కూటమి గెలిచాకే ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది
- రాజంపేట ప్రజా వేదికలో సీఎం చంద్రబాబు
- పేదల సేవలో పింఛన్లు పంపిణీ
- దోబీ ఘాట్ సందర్శించి రజకులతో ముచ్చట

తప్పును నిలదీసే తత్వం ప్రజల్లో రావాలి

విశాలాంధ్ర-రాజంపేట: పేదలకు సేవలో కార్యక్రమంలో భాగంగా సోమవారం రాజంపేట మండలం బోయినపల్లిలో సీఎం పర్యటించారు. కిడ్నీ పనిచేయక మంచానికే పరిమితమైన యడవల్లి సుమిత్రమ్మ ఇంటికి వెళ్లిన సీఎం ఆమెకు స్వయంగా పింఛను అందించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అలాగే వివిధ పథకాల లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. అసెంబ్లీకి రాకుండా...సోషల్ మీడియాలో, పత్రికా సమావేశాల్లో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్న వైసీపీపై ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. సీఎం మాట్లాడుతూ.. "ఫేక్ ప్రచారం చేయడం కాదు.. అసెంబ్లీకి వచ్చి వివిధ అంశాలపై చర్చించాలని రాజంపేట ప్రజావేదిక నుంచి సీఎం చంద్రబాబు నాయుడు వైసీపీకి సవాల్ విసిరారు. మొన్నటి వరకూ సిద్ధం, సిద్ధం అంటూ ఎగిరిపడిన 11మంది వైసీపీ నేతలు అసెంబ్లీలో చర్చకు రావాలి. ఎవరు సంక్షేమం చేశారో, ఎవరు అభివృద్ధి చేశారో తేల్చుకుందాం. ఫేక్ ప్రచారాలతో ఎల్లకాలం ప్రజలను మోసం చేయలేరు. క్లైమోర్ మైన్లతో పేల్చినా చలించని నేను ఎవరికీ భయపడను. సూపర్ సిక్స్ పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు, పెట్టుబడులు మొదలు.. బాబాయ్ హత్య, డోర్ డెలివరీ రాజకీయాలు, కోడి కత్తి డ్రామాలు, గులక రాయి ఎపిసోడ్లు, పులివెందుల-ఒంటిమిట్ట ఎన్నికలు ఇలా దేని పైనైనా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. వాళ్లు రక్తం పారించిన సీమలో మేం నీరు పారించాం. సీమలో ఫ్యాక్షన్ మాట వినపడకుండా చేశాం. రాష్ట్రంలో రౌడీ అన్న వాడు లేకుండా చేశాం. సొంత కార్యకర్తను కారుతో తొక్కించి.. నెపాన్ని మా మీద వేశారు. మామిడి కాయలు రోడ్డుపై తొక్కించి డ్రామాలాడిన వ్యక్తులు మమ్మల్ని విమర్శిస్తున్నారు. మహిళలపై సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తున్న వారిని కఠినంగా శిక్షించి ఆడబిడ్డలకు భద్రత కల్పిస్తాం." అని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

..మిగతా 2లో

దోబీ ఘాట్ సందర్శన.. షెడ్లు నిర్మించాలని ఆదేశం..

బోయనపల్లిలో దోబీ ఘాట్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై రజకులను అడిగి తెలుసుకున్నారు. దోబీ ఘాట్లలో షెడ్లు నిర్మించాలని రజకులు కోరగా వెంటనే తగిన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే దోబీ ఘాట్ కు సంబంధించి ఎలాంటి ఇబ్బందులున్నా... అధికారులకు తెలియచేయాలని సూచించారు.

ప్రజా సేవే నా లక్ష్యం..

"సరిగ్గా 30 ఏళ్ల క్రితం ఇదే రోజున నేను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాను. ఈ కాలంలో నేను ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాను. అయినా వెనకడుగు వేయలేదు. సమైక్యాంధ్రలో ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా, విపక్షనేతగా పని చేశాను. సంపద సృష్టించి, ప్రజలకు సంక్షేమం అందించాననే తృప్తి నాకు ఉంది. రాజంపేటలో నేను కట్టిన దోబీ ఘాట్లు చూసి ఆనందించాను. 25 ఏళ్ల క్రితం ఈ ఘాట్లు నేను కట్టినవే అని వారు చెబితే సంతోషం వేసింది. ఈ 30 ఏళ్లలో ఏనాడు నేను విశ్రమించ లేదు. నిద్ర లేచింది మొదలు మిషన్ తరహాలో పనిచేస్తాను.

పింఛన్ల పంపిణీ దానం కాదు.. బాధ్యత

"పింఛన్ల పంపిణీ దానమో, ధర్మమో కాదు. అది ప్రభుత్వాల బాధ్యత. ప్రతి నెలా పింఛన్ల పంపిణీ పండుగా జరుగుతోంది. గత ప్రభుత్వంలో జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి చూశాం. ఇప్పుడు లక్షా 65 వేల మంది అధికారులు కేవలం 3గంటల్లో పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా ఎన్డీఏ ప్రభుత్వం పేదలకు పింఛన్లు అందిస్తోంది. ఇప్పటి వరకూ దాదాపు రూ.42వేల కోట్లు కేవలం పెన్షన్ల కోసం ఖర్చు చేశాం. ఈ సెప్టెంబర్ నెలలోనే పింఛన్ల కింద 63,61,380 మందికి రూ.2,747కోట్లు వెచ్చించాం. 1983లో ఎన్టీఆర్ రూ. 30తో పేదలకు పింఛనుకు శ్రీకారం చుట్టారు. నేను 1995లో ముఖ్యమంత్రి అయ్యాక పెన్షన్‌ను రూ.75కు పెంచాను. 2014 నాటికి రూ.200 ఉన్న పింఛన్‌ను మళ్లీ ఒకేసారి రూ.1,000కి పెంచాం. దివ్యాంగులకు రూ.1500 చేశాం. మళ్లీ 2018లో వృద్ధాప్య, వితంతు పెన్షన్‌ను రూ.2,000లకు, దివ్యాంగులకు రూ.3,000 చేశాం. ఐదేళ్లలో పింఛన్లు 10రెట్లు, దివ్యాంగులకు 12 రెట్లు పెంచిన పార్టీ తెలుగుదేశం." అని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

పి4 పథకం.. ఆదర్శవంతం

- కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-రాజంపేట: విజన్ 2047 పేదల సేవకు పి4 పథకం ఆదర్శవంతమని జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ అన్నారు. సోమ వారం ప్రజావేదిక కార్యక్రమంలో మాట్లాడుతూ పేదల సేవకు రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన చర్యలు చేపట్టిందని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద లబ్ధిదారులకు పెన్షన్ మొత్తాన్ని ఇలాంటి సంఘటన చాలా అందజేయడానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. 1990 ఆర్థిక సంస్కరణల తర్వాత ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అభివృద్ధి, ఇతర వినూత్న కార్యక్రమాలకు ముఖ్యమంత్రి నాంది పలికారని పేర్కొన్నారు. ఆ క్రమంలో ప్రవేశ పెట్టిన పీ4 పథకం దేశంలోనే కాక ప్రపంచంలోనూ ఆదర్శవంతమైన పథకమని తెలిపారు. సమాజంలో ఉన్నతంగా ఉన్న 10 శాతం వర్గం వారు ఆర్థికంగా అట్టడుగున ఉన్న 20 శాతం కుటుంబాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలనే సంకల్పం ఈ పథకానికి ప్రేరణగా నిలిచిందన్నారు. పి4 పథకం ప్రారంభ దశలో ముఖ్యమంత్రి రాజంపేట మండలం సంబేపల్లి గ్రామాన్ని సందర్శించి రెండు గ్రామాలను దత్తత తీసుకొని గృహాలు నిర్మించాలని సూచించగా, వెంకటరమణ, లోకేష్‌లు మార్గదర్శకులుగా నిలిచి ఒక్కో ఇంటికి రూ.7.50 లక్షల

..మిగతా 2లో

నేడు మంత్రి నారా లోకేష్ జిల్లా పర్యటన

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ మంగళవారం జిల్లాలో పర్యటించనున్నారు. సికె దిన్నె జమాలపల్లి గ్రామం నందు సెంట్రల్ స్మార్ట్ కిచెన్ ప్రారంభోత్సవంలో పాల్గొననున్నారు. అనంతరం పెండ్లిమర్రిలో గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న అనంతరం కొప్పర్తిలో ఇండస్ట్రియల్ హబ్ ప్రారంభోత్సవ

8లో

సీఎంకు సాదర వీడ్కోలు

- రాజంపేటలో పర్యటన విజయవంతం

విశాలాంధ్ర-రాజంపేట: సీఎం చంద్రబాబు అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం బోయనపల్లిలో ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించుకొని.. రాజంపేట మండలం మన్నూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ నుండి తాడేపల్లి, గుంటూరు జిల్లాకు సాయంత్రం 4.55 గం.లకు బయలు దేరారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు, కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, రాజంపేట సబ్ కలెక్టర్ భావన, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి తదితరులు సీఎంకు సాదర వీడ్కోలు పలికారు.

సంక్షిప్త వార్తలు

పింఛన్ల పంపిణీ పరిశీలన

విశాలాంధ్ర-యర్రగుంట్ల: మండల పరిధి లోని నిడి జువ్వి గ్రామంలో సోమవారం సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్తు సీఈవో ఓబులమ్మ పరిశీలించారు. అలాగే గ్రామ పంచాయతీలో కొనసాగుతున్న వివిధ పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె ఎంపీడీవో వెంకటరమణయ్యకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మండలంలో కొనసాగుతున్న పింఛన్ల పంపిణీపై ఎంపీడీవోను ఆమె అడిగి తెలుసుకున్నారు. డిఎల్‌డిఓ రామాంజనేయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్ఆర్ వర్ధంతికి తరలిరండి

విశాలాంధ్ర-అట్లూరు: దివంగత మాజీ సీఎం వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలని వైసిపి మం డల అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి శ్రేణులకు ఒక ప్రకటనలో తెలిపారు. ప్ర భాకర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని నాయకులు కార్యకర్తలు అట్లూరు మండల కేంద్రంలోని అట్లూరు క్రాస్ రోడ్ వైయస్సా ర్ విగ్రహం ఆవరణంలో రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని మొదలుపెట్టి రెడ్డిప ల్లి, కొండూరు, ఎస్ వెంకటాపురం వైయ స్సార్ విగ్రహాల వద్ద వర్ధంతి కార్యక్రమం చేస్తున్నట్లు వివరించారు.

పింఛన్ల పంపిణీలో కూటమి శ్రేణులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల: మండల వ్యాప్తంగా సోమవారం జరిగిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు. ప్రభుత్వ సిబ్బందితో కలిసి లబ్ధిదారుల ఇల్లవద్దకు వెళ్లి పింఛన్ మొత్తాలను అందజేశారు. వై కోడూరు గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో శివశంకర్ రెడ్డి, మల్లికార్జు న రెడ్డి పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లిలోని పుల్లయ్యతోట, రాజారెడ్డి నగర్‌లో కొత్తగా మంజూరైన పెన్షన్లను స్టేట్ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్ చేతుల మీదుగా, ఎన్టీఆర్ భరోసా పెన్షన్, సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్ ఇవ్వడం జరిగింది, పెన్షన్ దారులు వారికి పెన్షన్ అందడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు భాస్కర్, రమణ శివశంకర్, సచివాలయ సిబ్బంది, వెల్ఫేర్ శ్రీనివాసులు, పంచాయతీ సెక్రెటరీ కొండయ్య, వీఆర్వో యుగంధర్ నాయక్‌లు పాల్గొన్నారు.

తప్పును నిలదీసే తత్వం ప్రజల్లో రావాలి

ఫేక్ పార్టీ-ఫేక్ పింఛన్లు..

"గత ప్రభుత్వంలో అవయవాలు సక్రమంగా ఉన్నవారికి కూడా పింఛన్లు మంజూరు చేశారు. వారి పార్టీ కార్యకర్తలకు ప్రజల సంపదను దోచిపెట్టారు. ప్రభుత్వ ధనం దోపిడీ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలో వద్దో ప్రజలే చెప్పాలి. భర్త చనిపోతే భార్యకు పింఛను ఇవ్వని గత పాలకులు విమర్శలు చేస్తున్నారు. అర్హులకు మాత్రమే చెందాల్సిన సంక్షేమం.. అనర్హులకు ఇవ్వొచ్చా? వైసీపీ తీరును ప్రజలు గమనించాలి. తప్పును తప్పు అనే చెప్పే ధైర్యం ప్రజలకు రావాలి. మంచికి అండగా నిలబడాలి. అప్పుడే మాకు మరింత బలం చేకూరుతుంది. ప్రజలే నా బలం...బలగం. వారి కోసం మరింత సంక్షేమాన్ని అందిస్తాం. కూటమి ప్రభుత్వం రాగానే భర్త చనిపోయిన నెలలోనే పింఛన్లు అందిస్తున్నాం. ఈ నెలలో రూ.3.14 కోట్లతో కొత్తగా 7,872 మందికి వితంతు పింఛన్లు ఇస్తున్నాం. రాష్ట్రంలో మొత్తం 8,10,182 మంది దివ్యాంగ పింఛన్లు, మెడికల్ పింఛన్లు ఇస్తున్నాం. దివ్యాంగులకు ఇస్తున్న రూ.6 వేలల్లో రూ.5,550 పెంచింది తెలుగు దేశం ప్రభుత్వాలే. 2 నెలలుగా పింఛను తీసుకోని 1,20,187 మందికి రూ.101 కోట్లు, 3 నెలలుగా పెన్షన్ తీసుకోని 11,986 మందికి రూ.15 కోట్లు అందించడం ప్రజా సంక్షేమంపై ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం." అని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రజలకు నిలదీసే స్వేచ్ఛను ఇచ్చాం..

రాష్ట్ర పునర్నిర్మాణం కోసం బీజేపీ, జనసేనతో కలిసి పోటీ చేస్తే ప్రజలు చారిత్రాత్మక విజయం కట్టబెట్టారు. రాష్ట్ర విభజన తర్వాత కొన్ని ఇబ్బందులు వచ్చాయి. 2014-19లో దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి మన రాష్ట్రంలో చేశాం. 2019 నుంచి గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. ఐదేళ్లూ ప్రజల మొహాల్లో నవ్వులు లేవు. ఏం మాట్లాడలేని పరిస్థితి. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాకే ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది. ఎమ్మెల్యేలు అయినా సరే...తప్పు చేశారని భావిస్తే... నిలదీయొచ్చు. ఇదే తరహాలో ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి. మంచి ప్రభుత్వానికి అండగా నిలవాలి. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు మించే సంక్షేమం అందిస్తున్నాం. 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు మెగా డీఎస్సీ నిర్వహించాం. ఎంతమంది పిల్లలున్నా.. తల్లికి వందనం ఇచ్చాం. అన్న క్యాంటీన్, అన్నదాత సుఖీభవ అమలు చేశాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. చేనేతలకు ఉచిత విద్యుత్, మత్స్యకారుల సేవలో భాగంగా వేట విరామ సమయంలో రూ.20 వేలు, నాయీ బ్రాహ్మణులకు రూ.25 వేలకు వేతనాలు పెంపు, 40వేలకు పైగా సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. సన్న బియ్యంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, రోడ్లపై గుంతలు పూడ్చుతున్నాం. రైతులకు 90 శాతం సబ్సీడీతో డ్రిప్ ఇస్తున్నాం." అని సీఎం చంద్రబాబు తెలిపారు.

రాళ్లసీమను రతనాల సీమ చేస్తున్నాం..

"రాళ్ల సీమగా మారుతుందనుకున్న రాయలసీమను రతనాలసీమ చేస్తున్నాం. సీమలో సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చాం. కరెంటు లేని పరిస్థితి నుంచి ఇంటిపైనే సౌర విద్యుత్ తయారు చేసే పరిస్థితి తెచ్చాం. పేదరికం నిర్మూలన కోసం వెలుగు తీసుకొచ్చాను. డ్వాక్రా, సాగునీటి , సహకార సంఘాలు ఏర్పాటు చేశాం. చెప్పినట్టే సీమకు కృష్ణా జలాలు తెచ్చాం. సీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్ అమలు చేస్తున్నాం. కియాతో అనంతపురం జిల్లా రూపురేఖలు మార్చేశాం. రాబోయే రోజుల్లో ఆటోమొబైల్, ఎలక్ట్రికల్, స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్స్ రంగాలకు సీమను హబ్ చేశాం. గోదావరి నుంచి నీరు వృథాగా సముద్రంలోకి పోతుంటే సీమలో నీటి కోసం ఇబ్బందులు వస్తున్నాయి. వంశధార నుంచి గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానం చేస్తాం."అని వెల్లడించారు.

జిల్లాల విభజన సమస్యను పరిష్కరిస్తాం..

రాజంపేటను అభివృద్ధిలో ముందుకు తీసుకెళతాం. జిల్లాల విభజనలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. వాటిని సరి చేస్తాం. రాజంపేట నియోజకవర్గం ప్రజలు ఎన్నికల్లో మాకు ఓటేయలేదు. కొన్ని కారణాల వల్ల రాజంపేట ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు రాలేదు. అయినప్పటికీ రాజకీయాలు వేరు, అభివృద్ధి వేరు. కూటమిని ఓడించారు. గెలిచిన వారిని చూసుకోవాలి... వారి సమస్యలు తీర్చాలి. అయినా రాజకీయాన్ని అభివృద్ధితో ముడిపెట్టను... అభివృద్ధి చేస్తాను. 2014లో టీడీపీ ప్రభుత్వమే ఒంటిమిట్ట శ్రీరాముడి ఆలయాన్ని అభివృద్ధి చేసింది. రాజంపేటకు మెడికల్ కాలేజీ కావాలని అడిగారు. ఆ దిశగా చర్యలు తీసుకుంటాం. ప్రజలు అందరికీ సంక్షేమం అందించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పాలన చేస్తోంది. పీ4తో పేదరిక నిర్మూలన సాధ్యం చేసి చూపిస్తాం." అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తోపాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెల్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు.అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి వెంకటపతి,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పి4 పథకం.. ఆదర్శవంతం

చొప్పున గృహాలు నిర్మించి పూర్తి చేయడం గర్వకారణ మని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా కల్యాణి, ఏషమ్మ అనే మరో రెండు కుటుంబాలను దత్తత తీసుకొ నేందుకు ముందుకు వచ్చిన వెంకటరమణ, సుబ్రమణ్యంలను కూడా కలెక్టర్ అభినందించారు. అన్నమయ్య జిల్లాలో ప్రస్తుతం 7076 మంది మార్గదర్శకులు 61,669 బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన వివరించారు. అలాగే జిల్లాలో 2,18,460 మందికి పెన్షన్ అందజేసేందుకు రూ.94. 12 కోట్లు పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఇంచార్జ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

సూపర్ హిట్.. అంతా ఫట్

- కూటమి నేతల మాటలు హాస్యాస్పదం
- మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అని టిడిపి కూటమి నాయకులు పదే పదే చెప్పుకోవడం హాస్యాస్పదమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం వేం పల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చేదానికి ప్రధాన కారణం సూపర్ సిక్స్ హామీలు అన్నారు .కానీ అధికారంలోకి వచ్చి 15 నెలలు కావస్తున్నా సూపర్ సిక్స్ హామీల్లో ప్రధానమైన హామీలు ఇంకా అమలుకు నోచుకోలేదని అన్నారు.

నిరుద్యోగ భృతి మాటేమిటి..?

సూపర్ సిక్స్ హామీలలో ప్రధానమైనది యువతకు సంబంధించి నిరుద్యోగ భృతి .కూటమి అధికారంలోకి వస్తే ప్రతి నిరుద్యోగికి నెలకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి కింద ఆర్థిక సహాయం చేస్తామని సూపర్ సిక్స్ హామీల్లో చెప్పడం జరిగింది. రాష్ట్రంలో దాదాపు 20 లక్షల మంది నిరుద్యోగులు ఉంటారు. కూటమి అధికారంలోకి వచ్చి దాదాపు 15 నెలలు కావస్తోంది. ఇంతవరకు 3000 రూపాయలు కాదు కదా మూడు పైసలు కూడా ఇవ్వలేదు. ఈ 15 నెలల్లో ప్రతి నిరుద్యోగికి దాదాపు 45000 రూపాయలు కూటమి ప్రభుత్వం ఎగొట్టడం జరిగింది. కనీసం వచ్చే అక్టోబర్ నెల ఒకటో తారీకు నుంచైనా సరే ఈ హామీని పెండింగ్ బకాయిలతో సహా అమలు చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

సర్టిఫికెట్స్ పోయినవి

కోడూరు టౌన్‌లోని శ్రీరాం నగర్‌లో నివాసం ఉంటున్న కమ్మరి అపర్ణ తండ్రి కమ్మరి రవికుమార్‌కు చెందిన పదవ తరగతి, ఇంటర్‌మీడియట్ ఒరిజినల్ మార్కులిస్టు, టీసీ తీసుకొని జిరాక్స్ కోసం ఆటోలో పోతుండగా మార్గమధ్యంలో పోయినవి. ఎంత వెతికినా కనిపించలేదు. ఎవరికైనా దొరికి ఉంటే 9182709616 నెంబరుకు సమాచారం ఇస్తే వచ్చి తీసుకోగలము.

పద్మావతమ్మకు తులసిరెడ్డి నివాళి

విశాలాంధ్ర-వేంపల్లి: వీరపునాయుని పల్లె మండలం , గడ్డంవారిపల్లి గ్రామానికి చెందిన నర్రెడ్డి పద్మావతమ్మ అనారోగ్యంతో, వార్ధక్యంతో ఆదివారం స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, సదాశివా రెడ్డి, ఉత్తన్న, నాగరాజు, ఐచర్ రమణ తదితరులు సోమవారం పద్మావతమ్మ భౌతికకాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. పద్మావతమ్మ పవిత్రాత్మకు పరమేశ్వరుడు ప్రశాంతిని ప్రసాదించాలని ప్రార్థించారు .పద్మావతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

చంద్రబాబు చొరవతో అభివృద్ధికి అడుగులు

- టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: చంద్రబాబు చొరవతో అభివృద్ధికి అడుగులు పడుతున్నా యని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రానికి 1995లో సెప్టెంబర్ 1న ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించి, మూడు దశాబ్దాలు పూర్తి చేసుకున్నారని గుర్తు చేశారు. దూరదృష్టి కలిగిన నాయకుడిగ రాబోయే 50ఏళ్ల అభివృద్ధి అవసరాలను ముందుగా నే ఊహించి, ఆదిశగా బాటలు వేసిన వ్యక్తి, ఆయన వల్లే హైదరాబాద్ అంటే అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్, హైటెక్ సిటీ గుర్తుకు వస్తాయన్నారు. పోలవరం ప్రాజెక్ట్, అమరావతి నిర్మాణం ఆయన సంకల్పానికి నిదర్శనమన్నారు. ప్రజాస్వామ్యం, అభివృద్ధి, సంక్షేమం అనే మూడు స్తంభాలపై రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న చంద్రబాబుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో ఆ నాడే గొప్ప మలుపు..

విశాలాంధ్ర-అట్లూరు: ఉమ్మడి రాష్ట్ర ముఖ్య మంత్రిగా చంద్రబాబు పదవీబాధ్యతలు చేపట్టి 30ఏళ్లు పూర్తి కావడం ఆనందంగా ఉందని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. రాష్ట్ర చరిత్రలో ఆ నాడే గొప్ప మలుపు తిరిగిందని గుర్తు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం బద్వేల్ పట్టణం మంచూరు నివాసంలో ఆయన అభిమానులతో కలిసి సంబరాలు నిర్వహించినట్లు వెల్లడించారు. సీఎం చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

మాజీ ఎమ్మెల్యేని కలిసిన నేతలు

విశాలాంధ్ర-కలికిరి: పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని పలువురు వైసీపీ నేతలు కలిశారు. సోమవారం వాయల్పాడులోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి హరి తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర-కలికిరి: మండలంలోని పలు ఎరువుల దుకాణాలను అధికారులు తనిఖీ చేశారు. అలీ ట్రేడర్స్ (కలికిరి), నవాబ్ జాన్ ఫెర్టిలైజర్స్ (మేడికుర్తి) ఎరువుల దుకాణాలను ఇన్స్పెక్షన్ చేసి స్టాక్ రిజిస్టర్‌లు, బిల్ బుక్స్, ఈ పిఓఎస్ మిషిన్లులో వున్న స్టాక్, ఫిజికల్‌గా దుకాణం, గోడౌన్‌లో వున్న స్టాక్‌లను మండల వ్యవసాయ అధికారి హేమాలత పరిశీలించారు.

కాంగ్రెస్ నిరసన ర్యాలీ

విశాలాంధ్ర-వాల్మీకిపురం: మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో 'ఓట్ చోర్ గద్ది చోడ్' ర్యాలీ ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ బాలిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. మండల బస్టాండ్ నుండి గాంధీ విగ్రహం వరకు నినాదాలతో ర్యాలీ కొనసాగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కిసాన్ కమిటీ ఉపాధ్యక్షుడు సింగం రామకృష్ణ రెడ్డి, మైనార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ బాషా, అన్నమయ్య జిల్లా కేకేసి అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు సయ్యద్ ఇద్రైతుల్లా హుస్సేన్, స్టేట్ సెక్రటరీ పరేశి, కలకడ మండల అధ్యక్షురాలు మల్లిక, గుర్రకొండ మండల మైనారిటీ అధ్యక్షుడు ఖాజా, ఆదినారాయణ, గిరి తదితరులు పాల్గొన్నారు.

గణపతి నిమజ్జనాలు

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని పలు గ్రామాలలో సోమవారం కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు గణపతి నిమర్జనాలు నిర్వహించారు. మొదటిగా రామపురం మండలంలోని చిట్లూరులో నల్లగుట్టపల్లె పంచాయతి బీసీ కాలని గోపగుడి పల్లె పంచాయతి అడపల మాలపల్లిలో ఈ గ్రామాలలో నిమర్జనాలను నిర్వహించారు అదేవిధం గాసర స్వపతి పల్లి సింగిల్ విండో అధ్యక్షులు గాలివీటి సురేంద్రరెడ్డీ ఆధ్వర్యంలో రూ.28వేలు వేలంపాట పాడి ప్రసాదాన్ని దక్కించుకున్నారు. అలాగే అడపల మాలపల్లి గ్రామానికి చెందిన అడపల వెంకటరమణ రూ.40వేలు రూపాయలు లడ్డు వేలంపాటలో దక్కించుకున్నారు.

నేత్రదానం చేద్దాం చిరంజీవులుగా ఉందాం

- డిప్యూటీ హెచ్ఈఓ మహమ్మద్ రఫీ

విశాలాంధ్ర-కలికిరి: నేత్రధానం చేద్దాం.. అమరజీవిగా ఉందాం అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. జాతీయ నేత్రధాన పక్షోత్సావాలలో భాగంగా డిఎమ్‌హెచ్‌వో వారి ఆదేశాల మేరకు జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ అంజలి దేవి అధ్యక్షతన మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులకు నేత్రధానం ప్రాముఖ్యత, ఆవశ్యకత, ఎవరు నేత్రధానం చేయవచ్చు, ఎవరిని సంప్రదించాలి అనే అంశాలపై డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంజలి దేవి, వైస్‌ప్రిన్సిపాల్ గులాబ్జాన్, అధ్యాపకులు, టిబి పర్యవేక్షకులు నాగిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.93 వేలు పలికిన వినాయక లడ్డు

విశాలాంధ్ర-అట్లూరు: బద్వేల్ పట్టణం మైదుకూరు రోడ్డు ఆశ్రమం వీధిలో వినాయక ఉత్సవాలలో భాగంగా వినాయక విగ్రహం గత 5రోజుల పాటు నిత్య పూజలు అందుకున్న గణనాథుడు వద్ద వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు వినాయకుని విగ్రహం వద్ద ఆదివారం లడ్డు వేలం పాట ఆశ్రమం వీధి గ్రామస్తులు మధ్య హెూరాహెూరీగా సాగింది. ఆఖరికి విఘ్నేశ్వరుడు లడ్డు మైదుకూరు రోడ్డు ఆశ్రమం వీధిలో నివాసం ఉంటున్న అట్లూరు గ్రామానికి చెందిన రిటైర్డ్ లెక్చరర్ బోవిల్ల పెద్ద సూరారెడ్డి కుమారుడు తెలుగు దేశం పార్టీ యువ నాయకుడు బోవిల్ల. విష్ణువర్ధన్ రెడ్డి బ్రదర్ బోవిల్ల. శ్రీకాంత్ రెడ్డిలు రూ.93వేలకు వినాయక లడ్డూను వేలంపాటలో సొంతం చేసుకున్నట్లు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. అయితే ఈ లడ్డు వేలం పాటలో పాడిన వ్యక్తి వచ్చే సంవత్సరం విఘ్నేశ్వర ఉత్సవ ఏర్పాట్లు సమయానికి ఆ డబ్బులను కమిటీ సభ్యులకు చెల్లిస్తారని స్థానిక కమిటీ సభ్యులు చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం వీధి గ్రామస్తులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

58వ రోజుకు చేరిన భాగవత పఠనం

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం పార్నపల్లి గ్రామ సమీపంలో గల శ్రీఓంకారేశ్వర స్వామి దేవస్థానం నందు చేపట్టిన మహాభారత భాగవత పఠనం సోమవారానికి 58వ రోజు చేరింది. ఈనెల నాలుగవ తేదీ గురువారంతో చాతుర్మాస దీక్షలు ముగియనున్నట్లు భాగవతులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సహకారం అందించిన ప్రతి ఒక్కరికి కార్య నిర్వాహకుడు వెంగళరెడ్డి, గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

3న అరుణకుమారికి సత్కారం

ఈనెల 3వ తేదీన తెలుగు పండిట్ ఉపాధ్యాయురాలు, భాగవత సమాజ సభ్యురాలు అరుణకుమారిని వెలిగండ్ల దేవరకోనలో సత్కరించనున్నట్లు అనంతపురం రాజ మునీంద్ర స్వామి తెలిపారు. కార్యక్రమానికి భాగవత సమాజ సభ్యులు పాల్గొనవలసినదిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

వైఎస్సార్ వర్ధంతిని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-అట్లూరు: వైఎస్సార్ వర్ధంతిని విజయవంతం చేయాలని వైసీపీ మండల సీనియర్ నాయకులు, కువైట్ ఎన్ఆర్ఐ దున్నుతల రాజగోపాల్‌రెడ్డి సోమవారం కువైట్ నుంచి చరవాణిలో ఓ ప్రకటన విడుదల చేశారు. ఏటా సెప్టెంబర్ 2న వైఎస్సార్ వర్ధంతి నిర్వహిస్తున్నామన్నారు. ఆ మేరకు మంగళవారం మండలంలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మాకు ఒక రోజు డ్రైవర్స్ డే ప్రకటించాలి

- జనసంచారంలో ఒకరోజు సెలవు కావాలి
- వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించిన రోజు అదే
- సేఫ్టీ డ్రైవర్ల అసోసియేషన్ యూనియన్ ప్రెసిడెంట్ జయరాం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై జయరాం అధ్యక్షతన డ్రైవర్ల ఆధ్వర్యంలో సోమవారం పులివెందుల పట్టణ పరిధిలోని పూలంగళ్ళ సర్కిల్ వద్ద మాకు ఒకరోజు కావాలి అది డ్రైవర్ల డేగా ప్రకటించాలని, జనసంచారంలో మాకు ఒకరోజు సెలవుగా ప్రకటిస్తే ఆరోజు వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించిన వారమవుతావని, డ్రైవర్లు డిమాండ్ ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా పులివెందుల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ట్రాఫిక్ ఏఎస్ఐ చంద్రశేఖర్‌లు హాజరై ముందుగా పూలంగల సర్కిల్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి కేక్‌కట్ చేశారు. అనంతరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ డ్రైవర్లు డ్రైవర్ డే గా ప్రకటించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుకోవడం మంచిదేనని, జనసంచారంలో డ్రైవర్లకంటూ ఒకరోజు సెలవు దినముగా ప్రకటిస్తే ఆరోజు వాతావరణ కాలుష్యం కొంతవరకు తగ్గుతుందని, ప్రతి డ్రైవరు ప్రతిరోజు 8 గంటల మాత్రమే డ్రైవింగ్ చేయాలని, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ, డ్రైవర్లు ప్రయాణికుల గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చడమే కాకుండా వారి పట్ల సామాజిక బాధ్యతతో మెలగాలని, ప్రయాణ సమయాలలో చెడు వేసనాలకు దూరంగా ఉండాలని, డ్రైవర్ల పాత్ర కీలకమైనదని, ప్రతి వాహనానికి డ్రైవర్‌కి ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని ఏదైనా అనుకోకుండా ప్రమాదం సంభవించినప్పుడు ఇన్సూరెన్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. డ్రైవర్లలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు 'డ్రైవర్స్ దే'ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ వై బసిరెడ్డి, జిల్లా జాయింట్ సెక్రెటరీ జి శివ కిషోర్ రెడ్డి, ప్రొద్దుటూరు వరలక్ష్మి డ్రైవర్స్ యూనియన్ సభ్యులు, పులివెందుల డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

మిట్స్ లో కెరీర్ డెవలప్మెంట్ పై అవగాహన

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపం లోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్) మొదటి సంవత్సర విద్యార్థుల కోసం ఎన్‌సిసి యొక్క ఉపయోగాలు మరియు కెరీర్ డెవలప్మెంట్ పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిత్తూరులోని 35-ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సిసి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ యెన్.వి మోనిష్ మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ లోగనాథన్ పాల్గొన్నారు. కార్యక్రమంలో కల్నల్ యెన్.వి మోనిష్ మాట్లాడుతూ విద్యార్థులలో క్రమశిక్షణ, నాయకత్వం, బృంద స్ఫూర్తి మరియు సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ఎన్‌సిసి కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు, ఎన్‌సిసిలో పాల్గొనడం వ్యక్తిత్వ వికాసాన్ని పెంచడమే కాకుండా రక్షణ మరియు కార్పొరేట్ రంగాలలో గణనీయమైన కెరీర్ ప్రయోజనాలను అందిస్తుంది అని ఆయన అన్నారు. రక్షణ వృత్తులు, ప్రభుత్వ సేవలు మరియు బహుళజాతి పరిశ్రమలకు ఎన్‌సిసిని ఒక మార్గంగా తీసుకోవాలని, ఉద్యోగ అవకాశాలను మరింత బలోపేతం చేసే స్కాలర్‌షిప్‌లు, రిజర్వ్ కోటాలు మరియు శిక్షణ అవకాశాల లభ్యతను కూడా వక్తలు ఈ కార్యక్రమం లో ప్రస్తావించారు. కార్యక్రమంలో యెన్.సి.సి లెఫ్టినెంట్ నవీన్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ బాషా తదితరులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ చిత్తూరులోని 35-ఆంధ్ర బెటాలియన్‌కు మరియు తిరుపతిలోనిఎన్‌సిసి గ్రూప్ ప్రధాన కార్యాలయము వారికి కృతజ్ఞతలు తెలియజేసారు.

వైవీయూ అసోసియేట్ ప్రొఫెసర్‌కు మదర్ థెరిసా అవార్డు

విశాలాంధ్ర-కడప వైవీయూ : కడపలోని యోగి వేమన విశ్వవిద్యాలయంలో బిజినెస్ మేనేజ్‌మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. సరితకు "మదర్ థెరిసా" అవార్డు లభించింది. మదర్ థెరిసా పుట్టినరోజు వేడుకల సందర్భంగా విజయవాడలోని ఎక్స్-రే లిటరరీ కల్చరల్, సర్వీస్ ఆర్గనైజేషన్ ఈ అవార్డును ప్రదానం చేసింది. జాతీయ సేవా పథకం ద్వారా సమాజానికి అందించిన సేవలను గుర్తించి 2002 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా, 2023లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఒకవైపు సామాజిక సేవలో మరోవైపు బోధనా, పరిశోధన రంగంలో పేటెంట్ సైతం అందుకున్న డాక్టర్ సరితను గుర్తించి ఈ అవార్డు ప్రదానం చేశారు. సమాజానికి ఆమె చేసిన అంకితభావ సేవల ఆధారంగా ఈ గుర్తింపు లభించిందని విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. పద్మ, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి శ్రీనివాస్ ప్రశంసించారు. సహచర అధ్యాపకులు డాక్టర్ సరితను అభినందించారు.

గణపతి లడ్డు రూ.1,01,601

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలక పరిధిలోని నాలుగవ వార్డు నాగుల కట్ట వీధి గణపతి లడ్డు వేలం పాటలో రూ.1,01,601 తాటి గోల వరుణ్ కుమార్ రెడ్డి సొంతం చేసుకున్నారు. ఇక్కడ కొలువు తీర్చిన వినాయకుడి నిమజ్జన కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. బాణాసంచా పేలుళ్ళు, డప్పు వాయిద్యాలు, కోలాటం నృత్యాలు భక్తులను ఆకట్టు ఉన్నాయి. గ్రామోత్సవంలో భక్తులు గణనాథుడికి కొబ్బరికాయలు, నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి మండల పర్యవేక్షకులు తప్పెట్ల మధుసూదన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్. జగదీశ్వర్ రెడ్డి తోపాటు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు తప్పెట్లను దుశాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. మధ్యాహ్నం జరిగిన అన్నదాన కార్యక్ర మానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఘనంగా వినాయకుని నిమజ్జనాలు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రంలోని శివాజీ నగర్ శారద నగర్ చెన్నంశెట్టి పల్లి అగ్రహారం అలాగే మండలంలోని పలు ప్రాంతాలలో సోమవారం గణనాథుల నిమజ్జన కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. వినాయక చవితి పండగ సందర్భంగా గ్రామాలలో ఏర్పాటుచేసిన గణనాథులను ఐదు రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలందుకొని ఆరవ రోజు గణనాథుల విగ్రహాలను మండల శివాలయం వైశ్య బజార్ వినాయక నగర్ పించా రోడ్డు వరకు ఊరేగిస్తూ బాణసంచా కాలుస్తూ కృష్ణారెడ్డి చెరువులో, బహుద నది నందు గణనాథులను నిమజ్జన కార్యక్రమం చేపట్టారు.

రైతుల కళ్ళలో ఆనందమే నా లక్ష్యం:పుట్టా

విశాలాంధ్ర - ఖాజీపేట : మైదుకూరు నియోజకవర్గం పరిధిలోని రైతుల కళ్ళలో ఆనందం చూడడమే తన లక్ష్యంగా పెట్టుకున్నట్లు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం ఖాజీపేట మండల పరిధిలోని కన్నెల వాగు చెరువును ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ స్వయంగా పరిశీలించి, సంబంధిత అధికారులు మరియు రైతులతో మాట్లాడి చెరువుకు పూర్తిగా నీరు నింపే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ రైతన్నల కళ్లల్లో ఆనందం చూడటమే తన ధ్యేయమని, వారి శ్రేయస్సే తన లక్ష్యమని తెలియజేశారు. కన్నెల వాగు చెరువుకు నీటిని నింపటం ద్వారా మండల పరిధిలోని చాలా గ్రామాల రైతులకు సాగు నీటి కొరత లేకుండా ఎంతో ఉపయోగపడడంతోపాటు భూగర్భ జలాలు కూడా అభివృద్ధి చెందుతాయన్నారు.కన్నెల వాగు చెరువుకు నీటిని నింపేందుకు ఎమ్మెల్యే చేసిన కృషికి మండల నాయకులూ, రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గత సంవత్సర కాల వ్యవధిలో రెండో సారి కన్నెల వాగు చెరువుకు నీటిని నింపటం ద్వారా ఎమ్మెల్యేకు రైతుల మీద ఉన్న అమిత మైన ప్రేమకు నిదర్శనం అని మండల ప్రజలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై అవగాహన

విశాలాంధ్ర-రామాపురం : భాస్కర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్) విద్యార్థుల కోసం జపాన్లోనే ఉన్నత విద్య మరియు ఉద్యోగ అవకాశాలపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిట్స్ కళాశాల యాజమాన్యం మన్నూరు భాస్కర్ మాట్లాడుతూ జపాన్లోని ప్రతిష్ఠాత్మక నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్స్ టెక్నాలజీ లో సహాయక పరిశోధకుడిగా పని చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌రంగంలో నిష్ణాతులు అయిన యెర్రగొల్ల హరీష్ కుమార్గారు పాల్గొన్నారుజపాన్లో చదవడం మరియు ఉద్యోగాలను సంపాదించే ప్రక్రియపై విద్యార్థులకు హరీష్ కుమార్ అమూల్యమైన మార్గదర్శక సుచనలు ఇచ్చారు. జపాన్ పరిశ్రమల్లో భారతీయ టెక్ వృత్తిపరులకు ఉన్న విస్తృత సామర్థ్యం, అవసరమైన అర్హతలు మరియు దరఖాస్తు విధానాలను వారు వివరించారు.రెండు. మూడవ సంవత్సరం బీటెక్ విద్యార్థులు 200కి పైగా ఈ సెషన్లో చురుగ్గా పాల్గొని, వారి భవిష్యత్ అకాడమిక్ మరియు కెరీర్ ప్రణాళికలకు ఇది చాలా ఉపయోగ కరంగా ఉంటుందన్నారు.ఈ విజయవంతమైన కార్యక్రమం ముగింపులో, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సి.ఎస్. రెడ్డి, చైర్మన్ మన్నూరు భాస్కర్. యెర్రగొల్ల హరీష్ కుమార్ సంప్రదాయం ప్రకారం శాల్ మరియు స్మారకచిహ్నం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.ఇన్స్టిట్యూట్ బీటెక్ విద్యార్థులకు అందించిన అమూల్యమైన మద్దతు మరియు మార్గదర్శనకు కుమార్ తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

గణేష్ లడ్డు వేలంపాటను దక్కించుకున్న భరత్

కాకులవరం మునిరెడ్డిగారిపల్లెలో రూ.1లక్ష 116లు పలికిన గణేష్ లడ్డు

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : మండలంలోని కాకులవరం గ్రామం మునిరెడ్డిగారిపల్లో వినాయక లడ్డు వేలంపాటలో హీరో భరత్ రూ.1,00,116 కు దక్కించుకున్నారు. సోమవారం గణేష్ నిమజ్జనం సందర్భంగా వినాయక ప్రతిమ ఊరేగింపు మునుపు నిర్వహించిన వేలంపాటలో భరత్ లడ్డును దక్కించుకోవడంతో గ్రామస్తులు గజమాలతో సత్కరించి ఊరేగింపుగా తీసుకెళ్లారు.మండలంలోని పలు గ్రామాల్లో గణేష్ నిమజ్జనం సందర్భంగా వినాయక ప్రతిమలను నిమజ్జనానికి తరలించారు. ఊరూరా బాణసంచా పేలుస్తూ డప్పు వాయిద్యాల నడుమ గణేష్ నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత, మహిళలు పాల్గొన్నారు.

డాక్టర్ జమాల్ భాషా సేవలు ప్రశంసనీయం

డిఎంహెచ్ఓ నాగరాజు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని ఐఎంఏ హాల్ లో వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖలో రాయలసీమ జోనల్ మలేరియా ఆఫీసర్ జోన్-4 గా పనిచేస్తూ పదవి విరమణ పొందిన డాక్టర్ సి జమాల్ భాషను ఘనంగా అభినందన సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి ఎం హెచ్ ఓ నాగరాజు, వైద్యశాఖ రాయలసీమ రీజినల్ డైరెక్టర్ రామ గిడ్డయ్య, రిటైర్డ్ డైరెక్టర్ రామ్ రెడ్డి, ఆర్ఎంవోలు డాక్టర్ పెంచలయ్య, డాక్టర్ సుబ్రహ్మణ్యం రెడ్డి, రిటైర్డ్ డి ఎం ఓ లు డాక్టర్ కృష్ణారెడ్డి, డాక్టర్ కొండయ్య, పాడేరు అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రతాప్, డాక్టర్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ సి జమాల్ బాషా దాదాపు 30 సంవత్సరాల నుండి వైద్య సేవలో అద్భుతమైన సేవలందించి ప్రజల మన్ననలు పొందడం ప్రశంసనీయమన్నారు. అదే కాకుండా జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులు మీదుగా అవార్డులు అందుకోవడం జిల్లాకే గర్వకారణమన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో డీఎంహెచ్ ఓ గా డాక్టర్ సి జమాల్ బాషా మూడు సంవత్సరాలు గిరిజన కొండ ప్రాంతాల్లో పని చేసి గ్రామీణ ప్రాంతాల వారిచే మనసును గెలుచుకున్నారని పదవి విరమణ పొందిన డాక్టర్ జమాల్ బాషా కోసం అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి వైద్యాధి కారులు, అభిమానులు రావడం సంతోషించదగ్గ విషయమన్నారు. అనంతరం డాక్టర్ సి జమాల్ బాషా దంపతులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా కార్యాలయం సిబ్బంది, వైఎస్ఆర్ జిల్లా వైద్యాధికారులు, సీనియర్ వైద్యులు, పలువురు ప్రముఖులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రిమ్స్ సిఐగా రామకృష్ణారెడ్డి

విశాలాంధ్ర-కడప : కడప రిమ్స్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌గా రామకృష్ణా రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. కమలాపురం, ప్రొద్దుటూరు 1 టౌన్ స్టేషన్లలో ఆయన సిఐగా పని చేశారు. కాగా ఇక్కడ పని చేస్తున్న పూర్వపు సిఐ సీతారామిరెడ్డిని పులివెందులకు బదిలీ అయ్యారు. నూతనంగా రిమ్స్ సిఐగా బాధ్యతలు చేపట్టిన రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏవైనా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతుంటే వాటిపైన ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రజలంందరు సహకారం అవసరమన్నారు.

విజన్ యాక్షన్ ప్లాన్ అధికారిగా శివ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సంఘం ప్రొద్దుటూరు నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ అధికారిగా ఎం.శివ సోమవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఆయన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిని క్యాంపు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమం లో ప్రొద్దుటూరు నియోజకవర్గ యాక్షన్ ప్లాన్ సభ్యులు గురురాఘవ, కరీమున్ని, ఎస్.ఉత్పల, పి. వాసవి, డి. స్నేహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గేట్లు రీటెండర్ ఇవ్వకపోతే పోరాటం చేస్తాం:సిపిఐ

మునిసిపల్ ఖజానాకు జరుగుతున్న రెవెన్యూ నష్టంపై ఆర్డివో స్పందించాలి

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి మున్సిపాలిటీలో గత కొదదిరోజులుగా జరుగుతున్న ఆర్థిక నష్టం పైన మున్సిపల్ రీజినల్ డైరెక్టంకి, అన్నమయ్య జిల్లా కలెక్టర్ గారికి పోస్టు ద్వారా వినతిపత్రాన్ని పంపిన సిపిఐ నాయకులు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణప్ప మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి మురళి మాట్లాడుతూ మదనపల్లి మున్సిపాలిటీలో డైలీ,వీక్లీ గేట్లు కాంట్రాక్టు మార్చి నెలకు ముగిసిందని, ఏప్రిల్ నెల నుండి కొత్త టెండర్లు,కొత్త కాంట్రాక్టర్ రావలసిన నేపథ్యంలో ఐదు నెలలుగా కాంట్రాక్టర్ రాలేదని, కాంట్రాక్టర్ లేకపోవడం వల్ల సచివాలయం అధికారులు నామమాత్రంగా వసూలు చేస్తున్నారని, కాంట్రాక్టర్లు లేకపోవడం వల్ల మదనపల్లి మున్సిపల్ ఖజానాకు రోజుకి 48 వేల రూపాయలు,వీక్లీ గేటు లక్ష రూపాయలు నష్టం జరుగుతుందని అన్నారు. ఈ విషయం పైన మున్సిపల్ అధికారులు,సబ్ కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లామని, అయినా ఫలితం లేదన్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఆర్ డి గారికి, అన్నమయ్య జిల్లా కలెక్టర్ గారికి సిపిఐ నాయకులు వినత పత్రాన్ని పోస్టు ద్వారా పంపించామన్నారు. ఇంత పెద్ద మదనపల్లి మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ అధికారి లేరని, రెసిడెన్సి ఏరియాల్లో కమర్షియల్ బిల్డింగులు నిర్మాణాలు జరుగుతున్నాయని,ఆ బిల్డింగ్స్ కి కూడా ఒక్క ఫ్లోర్ కు మాత్రమే కమర్షియల్ పర్మిషన్ తీసుకుంటూ, మిగిలిన అన్ని ఫ్లోర్లకు రెసిడెన్షియల్ పర్మిషన్లతో నడుపుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. మాస్టర్ ప్లాన్ నిబంధనలకు ఇది పూర్తిగా విరుద్ధంగా ఉందని అన్నారు. మదనపల్లి మున్సిపాలిటీలో జరుగుతున్న ఆర్థిక నష్టం పైన మునిసిపల్ రీజనల్ డైరెక్టర్ గారు, జిల్లా కలెక్టర్ గారు స్పందించి డైలీ,వీక్లీ గేట్లను రీటెండర్లుకు పిలవాలని, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ని నియమించాలని, మాస్టర్ ఫ్యాన్ కి విరుద్ధంగా ఏ నిర్మాణాలు కొనసాగకున్నా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మాధవ, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు హరి కుమార్ పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల డిప్యూటీ తాహసిల్దార్ ఃకు వినతిపత్రం అందజేశారు. భవన, ఇతర నిర్మాణ కార్మికులకు ఉద్దేశించిన సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కోరారు. 2010 నుండి 2019 మధ్య కాలంలో సంక్షేమ ఫలాలు అందుతుండేవని వినతి పత్రంలో తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం జీవో నెంబర్ 17 తెచ్చి సంక్షేమ బోర్డు లోని 1,600 కోట్ల నిధులను వాడుకోవడం జరిగిందని వివరించారు. సంక్షేమ బోర్డును పునరుద్ధరించడం ద్వారా కార్మికులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. కార్మికులకు సంబంధించిన 11 డిమాండ్లను వినతి పత్రంలో వివరించారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ, బాబు, దానం, హుస్సేన్, రవికుమార్, షరీఫు, శ్రీరాములు, వెంకటస్వామి, సుబ్బయ్య, ఇమాం సాహెబ్, నాగరాజు, బాలసుబ్బయ్య, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పెన్షన్స్ మంజూరు చేస్తాం

టిడిపి ఇన్చార్జి జయ చంద్రారెడ్డి

విశాలాంధ్ర- బి కొత్తకోట:రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక అర్హులందరికీ పెన్షన్లు పెంచుతామని చెప్పి మాట తప్పకుండా ప్రభుత్వం ఏర్పడతానే రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని రకాల పెన్షన్ దారులకు పెన్షన్ పెంచిన ఘనత టిడిపి ప్రభుత్వానిదని తంబళ్లపల్లి టిడిపి ఇన్చార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి అన్నారు సోమవారం బి. కొత్తకోట నగర పంచాయతీలోని తాకాటం వారి పల్లిలో పెన్షన్ దారులకు పెన్షన్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులకు ఎటువంటి పరిస్థితుల్లోనూ పెన్షన్ తప్పకుండా వస్తుందని వీటిపై అపోహలు వద్దని వృద్ధులకు తెలిపారు గత ప్రభుత్వంలో చేసిన తప్పులను సరిచూసి అందరికీ పెన్షన్ ఇస్తామన్నారు. వైసిపి నాయకులు వృద్ధులకు పెన్షన్ తీసేసారని లేనిపోని అలజడి సృష్టించి నవ్వుల పాలు అయిందని ఆయన అన్నారు అనంతరం గ్రామస్తులు ఊరిలో రోడ్లు మురికి నీటి కాలవలను ఏర్పాటు చేయాలని తాగునీటి సమస్య పరిష్కరించాలని మహిళలు ఆయన దృష్టికి తీసుకుపోగా వెంటనే కమిషనర్ కు నీటి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.

బ్రహ్మ సాగర్ లోకి గణనాధులు నిమజ్జనానికి తరలింపు

ప్రత్యేక అన్నదాన లడ్డు వేలం పాటలు కార్యక్రమాలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల కేంద్రంలోని పరిధిలో పలు గ్రామాలలో ఘనంగా విఘ్నేశ్వరుని నిమజ్జనానికి బ్రహ్మసాగర్లోకి తరలించారు. గత ఐదు రోజుల్లో అంగరంగ వైభవంగా ప్రతిరోజు పూజలు అభిషేకాలు ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. అందులో భాగంగానే ప్రభు నగర్, వీరనారాయణపురం, స్థానిక ఐదు రోడ్ల కూడలి కొత్తూరు పలు గ్రామాలలో వెలిసిన విఘ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజలతో పాటు పలువురు దాతలు అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు అందులో భాగంగానే ప్రభు నగర్లో ఐదు రోజులపాటు ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. మహా ప్రసాదం నైవేద్యం వినియోగం గోడ్లవీటి పరిపూర్ణ ఆచారి, ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆరో రోజు అన్నదాన కార్యక్రమాన్ని జోగయ్య అన్నదానం కార్యక్రమం చేపట్టి లడ్డు వేలం పాటను 85 వేలకు దక్కించుకున్నారు. గ్రామాల నుండి నైవేద్యానికి తరలించిన విగ్నేశ్వరుని విగ్రహాలను బ్రహ్మ సాగర్ లోకి తరలించేందుకు ఎస్సై శివప్రసాద్ కమిటీ సభ్యులకు జాగ్రత్తగా సూచించారు. నిమజ్జనం మేళ తాళాలు మంగళ వాయిద్యాలు బాణాసంచా పేలుళ్లతో సాగర్ వెళ్లేందుకు కట్టి బందోబస్తుని ఎస్ఐ వారి సిబ్బందితో గట్టి బందోబస్తుని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో విఘ్నేశ్వరుని కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా గణనాధుని నిమజ్జనాలు

విశాలాంధ్ర- నందలూరు: మండలంలోని గాంధీనగర్ లో, ఆర్ఎస్ రోడ్డు లోని పోస్ట్ ఆఫీస్ వద్ద వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయకునికి 6 రోజులు పాటు పూజలు నిర్వహించి సోమవారం ఘనంగా నిమర్జనం కార్యక్రమాన్ని నిర్వహించారు. డప్పు వాయిద్యాల నడుమ బాణాసంచా పేలుస్తూ రంగులు చల్లుకుంటూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం కన్యక చెరువులు నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలి: సిపిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గతంలో రాజంపేటలో జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజంపేట ను జిల్లా కేంద్రం చేస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు రాజంపే టను జిల్లా కేంద్రం చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, ఓబులవారిపల్లి మండల కార్యదర్శి సి నాగమ్మ డిమాండ్ చేశారు. సోమవారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఈ వారు మాట్లాడుతూ రాజంపేట లో ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ చేయడానికి వస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి సమస్యలను తీసుకుపోవడాని సిద్ధమౌతుండగా సిపిఐ నాయకుల నివాసాల వద్దకు పోలీసులు అర్ధ రాత్రి సమయంలో వచ్చి అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తం చేశారు.40 శాతం ఉన్న వికలాంగులకు పింఛన్లు రద్దు చేయకుండా అందరికీ ఫింఛన్లను అందజేసి వికలాంగులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వికలాంగులకు ఫించన్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడితే వికలాంగులకు అండగా నిలబడి ఉద్యమాలను చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

వేలంలో 42,500 ధర పలికిన వినాయకుని లడ్డు

విశాలాంధ్ర - నందలూరు : మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ గాంధీ నగర్ లోని ఆంజనేయ స్వామి వద్ద వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డు వేలం పాటలో లడ్డు 42,500/- రూపాయల ధర పలికింది. అదే గ్రామానికి చెందిన గాదెన అరుణ్ కుమార్ వేలంలో లడ్డూను దక్కిం చుకున్నారు. అనంతరం అరుణ్ కుమార్‌ను మేళతాళాల నడుమ ఊరేగింపుగా లడ్డూను ఇంటికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు పాల్గొన్నారు.

పెన్షన్ లు పంపిణి చేసిన టీడీపీ నేత

విశాలాంధ్ర- పీలేరు: ఎన్టీఆర్ భరోసా కింద ఇచ్చే పెన్షన్లను



తెలుగుదేశం పార్టీ బీసీ సాధికారిక కమిటీ రాష్ట్ర కార్యదర్శి అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామమూర్తి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా కింద ఇచ్చే పెన్షన్లు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మక చేపట్టడంతో ప్రతి నెల ఒకటో తేదీనే 4000 రూపా యలు పెన్షన్లు అందజేస్తున్నామని తెలిపారు అలాగే సంక్షేమ పథకాలు అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో అరిటికాయల శేఖర, రౌద్రలమ్మ కమిటీ మెంబెర్ శాంత కుమారి, సచివాలయం సిబ్బంది భార్గవి, జీవిత, మోసిన బండ్లవంకలో పెంఛన్ల కార్యక్రమంలో పాల్గొన్నారు.

టిఎన్ఆర్ కాలనీలో ఘనంగా గణేష్ నిమజ్జనం

విశాలాంధ్ర- మదనపల్లె: వినాయక చవితి వేడుకల్లో భాగంగా సోమవారం మదనపల్లె మండలంలోని కొండమారి పల్లి పంచాయతీ టిఎన్ఆర్ కాలనీలో ఘనంగా గణేష్ నిమర్జనం వేడుకలు నిర్వహించారు. ముందుగా స్వామి వారి లడ్డు వేలం పాట నిర్వహించగా రూ. 10116 మొదలై కాలనీ కి చెందిన లోకేష్ రూ. 20001 కి పాడి లడ్డు ను కైవశం చేసుకున్నాడు. గణనాథుడిని పల్లకిపై పురవీధుల్లో ఊరేగిస్తూ నిమ్మజ్జ నానికి తరలించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఆర్ కాలనీలో యూత్ పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు నివాస స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన పేదలకు నివాస స్థలాలు, నివాసాలు మంజూరు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక 11వ వార్డు సచివాలయం ఎదుట నిరసన తెలియజేశారు, ఈ సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా పాలకులు మారిన ప్రజల బతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు గత 20 సంవత్సరాలుగా ఆదిరెడ్డి మిషన్ సమీపంలో 30 కుటుంబాల పేద ప్రజలు ప్రైవేటు స్థలంలో గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారు, వారికి ఆధార్ కార్డు, రేషన్ కార్డ్ ఓటర్ కార్డ్, అన్ని అర్హతలు ఉన్న ప్రభుత్వ నివాసాలు, నివాస స్థలాలు మాత్రం దూరంగా ఉన్నారు ఇలాంటి నిరుపేదలకు, కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు భాగమైన పట్టణ ప్రాంతంలో 2 సెంట్లు గ్రామీణ ప్రాంతంలో 3 సెంట్లు, తో పాటు ప్రతి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి 15 మాసాలు గడుస్తున్న ఏ ఒక్క పేద ప్రజలకు జానెడు జాగా గానీ సెంటు భూమి ఇవ్వలేదని అన్నారు తక్షణం కూటమి ప్రభుత్వం మీరు ఇచ్చిన హామీ మేరకు మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన పేద ప్రజలందరికీ నివాస స్థలాలు నివాసాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమైతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మర్రి సుమిత్ర, సిపిఐ పట్టణ కార్యదర్శి,చుక్క జగన్ బాబు, పి ఆంజనేయులు మహిళలు పాల్గొన్నారు

వైయస్ షర్మిలకు స్వాగతం పలికిన ధ్రువ కుమార్

విశాలాంధ్ర - పులివెందుల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల కు సోమవారం కడప విమానాశ్రయంలో పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ధ్రువ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. షర్మిలమ్మ రెండు రోజుల కడప జిల్లా పర్యటన నిమిత్తమై సోమవారం హైదరాబాదు నుంచి విమానంలో సోమవారం మధ్యాహ్నం కడప విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానాశ్రయంలో షర్మిలకు పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ధ్రువ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం షర్మిల కడపలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొని అనంతరం ఆమె వేంపల్లి మండలంలోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. రాత్రికి షర్మిల అక్కడే బస చేసి మంగళవారం ఉదయం తన తండ్రి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకల్లో పాల్గొని తండ్రికి నివాళులు అర్పించిన అనంతరం మంగళవారం ఆమె హైదరాబాదుకు బయలుదేరి వెళ్తారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి.

కోలాహలంగా సాగిన గణపతి శోభాయాత్ర

విశాలాంధ్ర-గాలివీడు : గణపతి నిమర్జనోత్సవంలో భాగంగా పట్టణంలోని ప్రధాన కూడళ్లలో కోలాహలంగా శోభాయాత్ర నిర్వహించారు. గణేష్ నవరాత్రుల్లో ఆరవ రోజైన సోమవారం నాడు పట్టణంలోని శెట్టివారిపల్లె, చిలకలూరిపేట, హైస్కూల్, టెంకాయ చెట్ల బజారులో ఉన్న వినాయకులుతో పాటు వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన భారీ విగ్రహాలను నిమర్జనానికి తరలించారు.గేటు నాలుగురోడ్ల కూడలి నుండి హైస్కూల్ మీదుగా నిమర్జననికి సాగనంపారు. శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. రూ. 96 వేలు ధర పలికిన రెండు లడ్డూలుపట్టణంలోని టెంకాయ చెట్ల బాజారులో ఏర్పాటు చేసిన వినాయకుడి రెండు లడ్డూల ధర రూ. 96,500 పలికింది.అందులో కంచుకొమ్మల నాగరాజు రూ. 40 వేలకు ఒక లడ్డూను,కొబ్బెర నాగేశ్వర రూ. 56,500 కు మరో లడ్డూను వేళం పాటలో దక్కించుకున్నారు.

పాత పెన్షన్ విధానం కావాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ అమలు పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కడప కలెక్టరేట్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఏపీ ఎస్టిఎఫ్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రామాంజనేయులు మాట్లాడుతూ మన రాష్ట్రంలో సిపిఎస్ అమలైన సెప్టెంబర్ ఒకటిని ఉద్యోగ ,ఉపాధ్యాయులు చీకటి దినంగా పరిగణిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి ఎఫ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ తుపాకులమురళి, జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బాలకృష్ణ పాల్గొన్నారు.

బసవి రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన రితీష్ రెడ్డి

విశాలాంధ్ర -బద్వేల్ : బద్వేల్ నియోజకవర్గం లో జనసేనా ఇన్చార్జి బసవి రమేష్ మరణం విషయాన్ని తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రితిష్ రెడ్డి వాళ్ల కుటుంబానికి వెళ్లి పరామర్శించడం జరిగింది.. టిడిపి పట్టణ అధ్యక్షులు వెంగల్ రెడ్డి జనసేన నాయకులు తుడిమెళ్ళ మురళి సింగంశెట్టి వెంకటసుబ్బయ్య లకిడి విజయ్ మస్తాన్ బాబు కొర్రపాటి సురేంద్ర చిన్ని సుబ్బారావు దద్దం నాగార్జున మొదలైన వారు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా సుధాకర్ రెడ్డి

విశాలాంధ్ర- పీలేరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ (కో ఎడ్యుకేషన్) కళాశాల ప్రిన్సిపాల్ గా ఎం సుధాకర్ రెడ్డి సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. కడప ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో భౌతిక శాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తూ పదోన్నతి పై పీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపు కళాశాల అభివృద్ధికి తాను తోడ్పడతానని తెలిపారు అలాగే ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ ఆదేశాల ప్రకారం నియమా నిబంధనలను తుచ, తప్పకుండా పాటిస్తామని తెలిపారు. ఎంతో చరిత్ర కలిగిన పీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోఇనుమునుపు ప్రిన్సిపాల్ గా పని చేసి పదవి విరమణ పొందిన వెంకట రెడ్డి కళాశాలకు అయన చేసిన కృషి అభినందనీయమని తెలిపారు. అలాంటి కళాశాలలో ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టడం సంతోషదాయకంగా ఉందని ఆయన తెలిపారు

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి: కమిషనర్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ పరిధిలోని 40 వార్డులలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు మున్సిపల్ కమీషనర్ సి.రవిచంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం మున్సిపల్ కమీషనర్ పట్టణ పర్యటనలో భాగంగా శివాలయం సెంటర్ లోని పాత తృప్తి బేకరి వద్ద ఉన్న చెత్త పాయింటును పారిశుద్ధ్య కార్మికులచే శుభ్రం చేయించారు. అలాగే అర్చన హాల్ వద్ద ఉన్న మడూరు కాలువ యందు చెత్తను తొలగించవలసిందిగా సంబంధించిన ఇంజనీరింగ్ విభాగం వారికి ఆదేశించారు. అదే విధంగా గాంధీ రోడ్డులోని మోర్ సూపర్ మార్కెట్ వద్ద కాలువ యందు పేరుకుపోయిన చెత్తను పారిశుద్ధ్య కార్మికులచే శుభ్రం చేయించారు. ప్రొద్దుటూరు ఛానల్-1 నందు కాలువ యందు ఎన్ ఫ్రోచ్ మెంట్ చేయవలసిందిగా సంబంధించిన టౌన్ ప్లానింగ్ విభాగం వారికి ఆదేశించారు. పట్టణంలోని గాంధీ రోడ్డు మరియు రామేశ్వరంలోని డివైండర్ యందు చెట్లు ఎక్కువగా పెరగడం వలన అవి కట్ చేయాలని, శ్రీరాముల పేటలోని కాన్పులు హాస్పిటల్ వద్ద కాలువ యందు నీటి నీ మోటార్ ద్వారా తొలగించవలసిందిగా సంబంధించిన ఇంజనీరింగ్ విభాగం వారికి ఆదేశించారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో భాగంగా అలిబెగ్ సందు మరియు మోడంపల్లి ప్రాంతాలలో పాల్గొన్నారు. మోడంపల్లి నందు పర్యటించి అక్కడ ఎన్ ఫ్రోచ్మెంట్ తొలగించవలసిందిగా సంబంధించిన టౌన్ ప్లానింగ్ వారికి మరియు అక్కడ ఖాళీ స్థలాలలో నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయవలసిందిగా సంబంధించిన సానిటరీ ఇన్స్ స్పెక్టర్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమం లో శానిటరీ ఇన్స్ స్పెక్టర్ నూర్ భాషా పాల్గొన్నారు.

12వ ఏటనే కావ్యసృష్టి చేసిన మహాకవి పుట్టపర్తి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యుల వారు తన 12వ ఏటనే 'పెనుగొండ లక్ష్మి' అనే కావ్యాన్ని రచించారని పుట్టపర్తి సాహితీ పీఠం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. పుట్టపర్తి వారి 35వ వర్ధంతి సందర్భంగా ఉదయం 8 గంటలకు స్థానిక శివాలయం సర్కిల్లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి పీఠం సభ్యులు నివాళి అర్పించారు. తదనంతరం అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూలులో జరిగిన సమావేశంలో జింకా సుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రపంచంలో ఏ కవికి జరగని విధంగా తాను రచించిన కావ్యమే తనకు పాఠ్యగ్రంధంగా రావడం అపురూపమని, ఆయన జీవితంలో దాదాపు 150 గ్రంథాలు రచించారని ఇది అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఈ సమావేశంలో పుట్టపర్తి పీఠం ఉపాధ్యక్షుడు సాదు గోపాలకృష్ణ, డాక్టర్ రామాంజనేయులు రెడ్డి, తవ్వ సురేష్ రెడ్డి, కొత్తపల్లి శీను, ఆరవేటి చంద్రశేఖర్, అనిబిసెంట్ ప్రధానోపాధ్యాయురాలు గీత, ఉపాధ్యాయుడు సుందరం పాల్గొన్నారు.

దివ్యాంగులకు సదరం 2 సర్టిఫికెట్ లు ఇవ్వాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దివ్యాంగుల రీ వెరిఫికేషన్ లో భాగంగా వెరిఫికేషన్ పూర్తైన వారి అర్హుల మరియు అనర్హుల జాబితాను సంబంధిత గ్రామ, వార్డు సచివాలయాలలోని డిజిటల్ అసిస్టెంట్ వద్ద సంబంధిత అర్హులైన దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు (పెద్ద కార్డు,చిన్నకార్డు) రాష్ట్ర వ్యాప్తంగా అందజేస్తున్నప్పటికీ కేవలం ఒక కార్డు మాత్రమే అందిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ మథర్ దేరిస్సా దివ్యాంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్ మున్సిపల్ కమిషనర్, ఎంపిడిఓ లను కలిసి వారి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వినతిపత్రం అందజేశారు. అనంతరం షాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు మున్సిపాలిటీ మరియు ప్రొద్దుటూరు రూరల్ మండలంలో సచివాలయాల నందు డిజిటల్ అసిస్టెంట్లు మాకు సదరం సర్టిఫికెట్లు రెండు(పెద్దది, చిన్నది) కార్డులు ఇవ్వవలసి ఉండగా కేవలం పెద్ద కార్డు మాత్రమే ఇస్తూ చిన్న కార్డు ఇవ్వడం లేదని అన్నారు. ఈ విషయాన్ని మేము సచివాలయ సిబ్బందిని అడుగగా వారు స్పందించడం లేదు. కావున సదరు సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆశ్రమానికి ఆహ్లాదంతో పాటు రక్షణ కూడా ముఖ్యం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆశ్రమానికి ఆహ్లాదంతో పాటు రక్షణ కూడా ముఖ్యం అని, భారమైనా అవ్వాతాతలకోసం ఆశ్రమంలో కొన్ని మార్పులు చేయాలని వివేకానంద సేవాశ్రమం నిర్వాహకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి తెలిపారు. ఆలయంలోకి వెళితే ఆధ్యాత్మిక సంపద పాఠశాలలోకి వెళితే నసంపద లభిస్తాయని అలాగే మన ఆశ్రమంలోకి వస్తే మంచి ఆహారం, ఆరోగ్యం, ఆహ్లాదం లభిస్తుందని పేర్కొన్నారు. కానీ ప్రహరీ, గదుల్లో గోడలకు రంగు వెలిసిపోయి చూడగానే ఏదో వెలితిలా అనిపిస్తోందని కొంతకాలంగా దాదాపు ఎకరా విస్తీర్ణంలో ప్రహరీ, పదికి పైగా పెద్ద గదులు, భోజనశాల, దివ్యాంగుల గదులు ఉన్నందున పెయింట్ చేయించడం చాలా ఖర్చుతో కూడినదని అందుకే గత కొన్ని నెలలుగా వాయిదా వేస్తూ వస్తున్నాం అన్నారు. కానీ ఈ ఏడాది డిసెంబర్ నెలలో ఆశ్రమంలో ఆత్మీయులు, పెద్దల సమక్షంలో ఒక సమ్మేళనం జరగనున్నందున అప్పటిలోగా పూర్తిచేద్దామని ఆర్థికంగా చాలా భారమైనా భగవంతుడి మీద భారం వేసి పని మొదలు పెట్టాము అని, పనిలో పనిగా ప్రహరీ సహా అన్ని గోడల మీద స్ఫూర్తిదాయకమైన వాక్యాలు, కొన్ని పెయింటింగ్స్ వేయించాలి అన్నారు. ఈ పని ఒక మంచి ఆర్టిస్ట్ పర్యవేక్షణలో మొదలైందని, దాదాపు మూడు వారాలు పడుతుంది. పని పూర్తయ్యాక ఆశ్రమం లోని వారే కాదు, ఈ దారి గుండా వెళ్ళే ప్రతిఒక్కరు ఆనందపడేలా ఉంటుంది. మొత్తం నాలుగు లక్షలకు పైగా వ్యయం అవుతుందని కావున ఆత్మీయులు, పెద్దలు సహకరించి ఆహ్లాదకరమైన ఆశ్రమాన్ని మెరుగులు దిద్దే ఈ యజ్ఞానికి అండగా ఉండాలని పాపిజెన్ని రామకృష్ణారెడ్డి అన్నారు.

రైతు బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుంది

విశాలాంధ్ర-బి కొత్తకోట : రైతు అంటే కేవలం పంటలు పండించే మనిషి కాదు ఆయన దేశానికి ఆహారం అందించే అణువణువూ కాపాడే మహానుభావుడు.ప్రపంచంలో ఎక్కడైనా అభివృద్ధి సాధించాలంటే ఆ దేశ ప్రజలకు తిండి సురక్షితం కావాలి.ఆ తిండి భద్రతను కాపాడేది రైతే.అందుకే "రైతు బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుంది" అనే నానుడి అక్షరాలా నిజం అని ఛత్రపతి సినిమా విలన్ షఫీ సోమవారం బి కొత్తకోట మండలం నాయిని బావి సమీపంలో ఉన్న తన సొంత వ్యవసాయ భూమిని సందర్శించేందుకు కుటుంబ సమేతంగా విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక.మన రైతు కష్టంతో పండించిన అన్నం లేకుంటే కోట్లాది ప్రజల కడుపు నిండదున్నారు.రైతు సుఖంగా ఉంటే పంటల ఉత్పత్తి పెరుగుతుందని ఆహార భద్రత కలుగుతుందన్నారు. ఈ రోజుల్లో చాలా మంది యువత వ్యవసాయం వైపు దూరమవుతున్నారని కానీ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా రైతు వృత్తి మరింత ప్రతిష్టాత్మకంగా మారవచ్చుని యువత వ్యవసాయ రంగంలోకి అడుగు పెడితే గ్రామాలు,రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాయన్నారు.రైతు కష్టపడితేనే దేశం తలెత్తి నిలబడుతుందని రైతు చెమటతో పండిన అన్నమే దేశానికి బలం అని షఫీ అన్నారు.రైతు బలంగా ఉండేలా ప్రభుత్వం,సమాజం, మార్కెట్లు అన్ని రంగాలు సహకరించాలని ఎందుకంటే "రైతు బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుందని"షఫీ ఈ సందర్భంగా చెప్ప కొచ్చారు.

విద్యుత్ షాక్‌తో కౌలు రైతు మృతి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల మండలం చిన్న ఎర్రసాల గ్రామానికి చెందిన కౌలు రైతు చిన్న గురవయ్య పొలం పనులు చేసుకుంటుండగా విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందినట్లు బంధువులు తెలియజేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపడుతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా రాయచోటిలోని శ్రీ సాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (ఎస్ఎస్ఐటిఎస్) కళాశాలలో, నాంది ఫౌండేషన్ టెక్ మహీంద్రా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఫైనల్ ఇయర్ బి.టెక్ విద్యార్థినుల కోసం సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని టెక్ మహీంద్రా ఫౌండేషన్‌కు చెందిన రిసోర్స్ పర్సన్ గౌతమ్ శంకర్ నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ సెప్టెంబర్ 6 వరకు కొనసాగనుంది. చివరి రోజు విద్యార్థినులకు సర్టిఫికేట్లు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శిక్షణలో భాగంగా కమ్యూనికేషన్ నైపుణ్యం, వ్యక్తిత్వ వికాసం, సానుకూల దృక్పథం, టీమ్ స్పిరిట్, వృత్తి నైపుణ్యం వంటి అంశాలను విద్యార్థినులకు బోధిస్తున్నారు. ఈ నైపుణ్యాలు భవిష్యత్ కెరీర్‌లో, క్యాంపస్ ప్లేస్‌మెంట్లలో విజయానికి పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సాంకేతిక జ్ఞానంతో పాటు సాఫ్ట్ స్కిల్స్ కూడా విద్యార్థుల భవిష్యత్ కెరీర్‌లో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ వి.బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వెంకటరమణ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కొత్తపల్లి ఇంతియాజ్, అధ్యాపకులు, విద్యార్థులు హాజరై విజయవంతం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా విద్యార్థినులకు సమగ్ర అభివృద్ధి కల్పించడం, భవిష్యత్ సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనేలా తీర్చిదిద్దడం కళాశాల ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు

ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి

తాహశీల్దార్ కార్యాలయం దగ్గర ఆటో డ్రైవర్ ధర్నా

విశాలాంధ్ర -బి.కొత్తకోట: ఉచిత బస్ పథకం వల్ల నష్టపోతున్న ఆటో డ్రైవర్లను కూటమి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని, ఎన్నికల హామీలో భాగంగా ఈయన్‌బి తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,ఆటో డ్రైవర్స్ %ఉ% వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ముబారక్ డిమాండ్ చేశారు. సోమవారం బి. కొత్తకోట మండలం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఫ్రీ బస్సు సౌకర్యం వల్ల ఆటో డ్రైవర్లు బాడుగలు లేక తీవ్రంగా నష్టపోతున్నారని ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఆటో డ్రైవర్లు సెప్టెంబర్ 16వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మహిళ ఆత్మహత్య

విశాలాంధ్ర- మదనపల్లె : మదనపల్లెలో ఓ మహిళ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం రేపుతోంది. వన్ టౌన్ పోలీసుల కథనం మేరకు.. స్థానిక బెంగళూరు రోడ్డు, నక్కలదిన్నె, చుక్కలతండా కు చెందిన చంద్రశేఖర్ నాయక్ భార్య చంద్రకళ(27) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన కుటుంబీకులు ఆమెను ఉరి నుంచి తప్పించి స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించగా పరీక్షించిన డాక్టర్లు ఆమె అప్పటికే చనిపోయిందని తెలిపారు. ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిల రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి.విజయ జ్యోతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా జనరల్ సెక్రెటరీ సయ్యద్ గౌస్ పీర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో కడప నగరంలోని 25 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిలో 43వ డివిజన్ నుండి సయ్యద్ అబ్దుల్ రౌఫ్, 29వ డివిజన్ నుండి షేక్ మైనుద్దీన్ వంటి నాయకులు ఉన్నారు. వీరితో పాటు షేక్ ఇస్మాయిల్, షేక్ షరీఫ్ అహ్మద్, సయ్యద్ హషూమ్ (షమీర్), తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కడప నగరంలోని వివిధ డివిజన్లో ఇన్చార్జులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అపలేరు: ఏఐటియుసి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఏఐటియుసి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాదిరాజు గంగాధర్ పోలీసులను హెచ్చరించారు.సోమవారం ఉదయం సిపిఐ నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి మహేష్ ను, రాజంపేట నియోజకవర్గ కార్యదర్శి శివరామకృష్ణ దేవర ను, కోడూరు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య ను, ఓబులవారిపల్లి మండల కార్యదర్శి సి నాగమ్మ ను, సిపిఎం జిల్లా నాయకులు సిహెచ్ చంద్రశేఖర్ ను, సిఐటియు మండల కార్యదర్శి జాన్ ప్రసాద్‌ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం దారుణం అని తీవ్రంగా ఖండించారు. ఏలాంటి నోటీసులు ఇవ్వకుండా పార్టీల నాయకుల నివాసాల వద్దకు వెళ్లి అక్రమంగా అరెస్టు చేసే అక్రమ పద్ధతులను మానుకోవాలన్నారు.స్థానిక సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకుపోవడాని ప్రయత్నించే సిపిఐ, సిపిఎం నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం చట్టరీత్యా నేరం అన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న సూపర్ సిక్స్ పథకాలు:ఎమ్మెల్యే

విశాలాంధ్ర- మదనపల్లె : పేదల జీవితాల్లో సూపర్ సిక్స్ పథకాలు వెలుగులు నింపుతున్నాయని ఎమ్మెల్యే షాజహాన్ బాష పేర్కొన్నారు. సోమవారం 33వ వార్డు నందు పండుగ వాతావరణంలో ఎమ్మెల్యే షాజహాన్ బాష ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి పథకాలు దేశ చరిత్రలో సరికొత్త అధ్యాయమన్నారు. వితంతువులు, వృద్ధులకు రూ.4 వేలు, పాక్షిక వైకల్యం కలిగిన వారికి రూ.6 వేలు, పూర్తి వైకల్యం కలిగి మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు ప్రతి నెల అందజేస్తూ వారి జీవితాలకు సీఎం చంద్రబాబు నాయుడు భరోసా కల్పిస్తున్నారన్నారు. హంద్రీ-నీవా కాలువ ద్వారా కృష్ణా జలాలను కుప్పానికి తరలించి రాయలసీమ జిల్లాలను సస్యశ్యామలం చేయడం జరిగిందన్నారు.రాష్ట్రాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంటే వైకాపా నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. ఐదేళ్లపాటు భూకబ్జాలు, దాడులు, దౌర్జన్యాలకు పాల్పడి, ఏపీని సర్వనాశనం చేశారని విమర్శించారు. మదనపల్లె పరిసర ప్రాంతాలలో వైఎస్సార్సిపి నాయకులు దాదాపు 150 ఎకరాల భూమిని కబ్జా చేశారని, వారిలో చిత్తశుద్ధి ఉంటే తిరిగి ప్రభుత్వానికి ఆ భూములను అప్పగించాలని సవాల్ విసిరారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు తీరు మార్చుకోవాలని లేదంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల, సచివాలయ అడ్మిన్ హరిప్రసాద్ రెడ్డి, టిడిపి నాయకులు రామిశెట్టి కృష్ణ, మోడెం సిద్దప్ప, రామిశెట్టి రత్నమయ్య, వేణుగోపాల్, సురేష్, రామిశెట్టి రెడ్డి కేశవ, నరేష్, నవీన్ చౌదరి, బాలమాలి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-రాయచోటి: ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని ప్రజా చైతన్య సేవా సంఘం ప్రాజెక్ట్ మేనేజర్ టి. స్వాతి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ప్రజా చైతన్య సేవా సంఘం రాయచోటి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం విఆర్ హై స్కూల్ నందు ఐఈసి క్యాంపెనింగ్ ద్వారా హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విఆర్ హై స్కూల్ ఎఆ రజని విమల, ప్రజా చైతన్య సేవా సంఘం, ఒ ఆర్ డబ్ల్యుజె సుహాసిని, పీఈటి శివరాణి, విఆర్ హై స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పింఛను లబ్ధిదారుల అపోహలు వద్దు

విశాలాంధ్ర-వాల్మీకిపురం: పింఛను లబ్ధిదారులకెవ్వరికీ అపోహలొద్దని, అర్హులందరికీ ప్రభుత్వం పింఛన్లను అందిస్తుందని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పల్లిగట్ల వెంకట్రమణ అన్నారు. సోమవారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ కోసూరి చంద్రమౌళితో కలిసి దివ్యాంగులకు పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు లేనిపోని అనుమానాలను రెకెత్తించి ప్రజల్లో అలజడి సృష్టిస్తో దన్నారు. గత ప్రభుత్వంలో ఎంతోమంది అనర్హులకు సైతం దివ్యాంగుల పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుందని, అక్రమదారులను అరికటేందుకే దివ్యాంగుల పింఛన్ల పంపిణీపై రీవెరిఫికేషన్ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఒక్కరికీ అన్యాయం జరగబోనివ్వమని స్పష్టం చేశారు అర్హులైన దివ్యాంగులందరికీ పింఛన్లు ఇచ్చేందుకు ఈ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపానాయకులు పీవీనారాయణ, రామకృష్ణ, ప్రసాద్, రమణ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ మోహన్ రాజును కలిసిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : కార్య సాధకుడు రాజంపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్ మోహన్ రాజును సోమవారం ఉదయం రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ సీని యర్ నాయకులు హస్తి చంద్రశేఖర్ రాజు, ముద్దలూరు శివశంకర్ రాజు, ముప్పాల మధుసూదన్ రాజు తదితరులు కలసి హృదయ పూర్వక అభినందనలు తెలిపి అభిమానాన్ని చాటుకున్నారు.అనంతరం సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీలో భాగంగా రాజంపేట బోయన పల్లికి విచ్చేసిన అమరావతి రూప శిల్పి రాష్ట్ర విజనరీ నాయకుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొనారు.

రిమ్స్‌లో జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు

విశాలాంధ్ర-కడప : కడప రిమ్స్ లో40వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా ఆప్తమాలజీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సర్వజన వైద్య శాల రిమ్స్ ఓపి బ్లాక్ నందు సోమవారం నాడు కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వైద్య కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జమున మరియు హాస్పిటల్ సూపరిం టెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్ రావు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నేత్రదానం గురించి,ఆవశ్యకత గూర్చి మాట్లాడారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ నేత్రధాన ప్రతిజ్ఞను చేయడంతో పాటు నేత్రదానాన్ని గూర్చిన కరపత్రాలను పేషంట్లకు,సామాన్య జనానికి పంచిపెట్టారు.కార్యక్రమంలో సీఎస్ ఆర్ ఎం ఓ డాక్టర్ వై.శ్రీనివాసులు, కంటివిభాగం విభాగాధిపతి డాక్టర్ జ్ఞాన ప్రసాద్,గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ లక్ష్మీ సుశీల,డిపిఎం డాక్టర్ మాధవిలత ,డెర్మటాలజీ విభాగాధిపతి డాక్టర్ పెంచలయ్య, ఆప్తమాలజీ సిబ్బంది, సీనియర్ రెసిడెంట్లు,పారామెడికల్ విద్యార్థులు ,సిబ్బంది, పాల్గొన్నారు.

ఎల్ఐసి బీమా వారోత్సవాలు ప్రారంభం

ఎల్ఐసి కడప డివిజన్ ఎస్.డి.ఎం జికెఆర్వి రవికుమార్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : బీమా రక్షణ, సంపద వృద్ధి, చిన్న పిల్లల చదువు, పెళ్లి భవిష్యత్ అవసరాలు, పెన్షన్ ు ఇలా వ్యక్తుల, కుటుంబాల అవసరాలకు తగ్గట్టు 33 రకాల పాలసీలను ఎల్ఐసి అందిస్తున్నదని కడప సీనియర్ డివిజనల్ మేనేజర్ జి.కె.ఆర్.వి. రవికుమార్ అన్నారు. స్థానిక ఎల్ఐసి డివిజనల్ కార్యాలయ సభాభవనంలో ఆయన బీమా వారోత్సవాలు ప్రారంభిస్తూ మాట్లాడారు. బీమా మార్కెట్ లో 65.81% వాటాతో ఎల్ ఐ సి నంబర్ 1 స్థానంలో ఉందని అన్నారు. 99.98% డెత్ క్లెయిమ్ లు చెల్లిస్తూ ప్రపంచంలోనే నెంబర్ 1 స్థానంలో ఉన్నదన్నారు. 2025 జనవరి 20న ఒకే రోజు 24 గంటలలో అత్యధికంగా 5,88,107 పాలసీలు సేకరించి గిన్నిస్ ప్రపంచ రికార్డు సృష్టించిందని అన్నారు. తొలుత ఆయన ఎల్ ఐ సి పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనం చేసి బీమా వారోత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. మార్కెటింగ్ మేనేజర్ పి. శ్యామ్ సుందర్ రావు మాట్లాడుతూ కడప డివిజన్ నవజీవన్ పాలసీ అమ్మకాల్లో జోన్ లో నంబర్ 1 స్థానంలో, అమృత బాల్ పాలసీ అమ్మకాల్లో దేశంలో నెంబర్ 1 స్థానంలో స్థానంలో నిలిచిందని అన్నారు. ఈ బీమా వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఇతర మేనేజర్లు సత్య శ్రీనివాస్, సత్య ప్రసాద్, లక్ష్మీకాంతమ్మ, యూనియన్ల ప్రతినిధులు రఘునాథ రెడ్డి, కిరణ్, వీరయ్య, వెంకట కృష్ణ, రామాంజనేయులు, రఫీక్ ఖాన్, అధికారులు హరీంద్ర, రమేష్, బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ అధికారులు శ్యామ్ సుందర్ రావు, సుబ్బారాయుడు శ్రీనివాసకుమార్ లను ఎస్ డి ఎం రవికుమార్ శాలువాతో సన్మానించారు.

చంద్రబాబు కృషి మరువలేనిది

విశాలాంధ్ర-యర్రగుంట్ల: ప్రజాసేవలో సీఎం చంద్రబాబు కృషి మరువలేనిదని, అభివృద్ధి అన్న పదానికి అడ్రస్ దొరికి నేటికీ 30ఏళ్లు అయిందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సీఎం సురేష్ నాయుడు గుర్తుచేశారు. చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టి 30ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని సురేష్ నాయుడు సోమవారం సీఎంకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

తలుపుతట్టని పింఛన్లు

విశాలాంధ్ర-లింగాల: లింగాలలో కొంత మంది లబ్దిదారులకు పింఛన్లు తలుపుతట్ట లేదు. ఒకటో తేదీన పింఛన్లను పంపిణీ చేశారు. అయితే అందుబాటులోని కొంత మంది పింఛన్ సొమ్ము కోసం స్థానిక సచివాలయానికి వెళ్లారు. సమయానికి తీసుకోని పింఛన్ లబ్దిదారులు ఆ తర్వాత మధ్యాహ్నం ఒంటి గంట నుంచి తీసుకునే వెసులుబాటు ఉంది. ఈ క్రమంలో సుమారు 10 మంది లబ్దిదారులు సచివాలయం వద్దకు వెళ్లారు. అయితే సాంకేతిక సమస్యలు తలెత్తడంతో పింఛన్ ఇవ్వలేకపోయారు. ఒంటి గంట నుంచి సాయంత్రం 5గంటల వరకు సచివాలయం వద్ద పడిగాపులుకాసినా ఫలితం లేదు. దీంతో సర్వర్ పనిచేయలేదని మంగళవారం ఉదయం వస్తామని సచివాలయ సిబ్బంది చెప్పడంతో చేసేదేమీలేకపోవడంతో వారందరు వెనుదిరిగి వెళ్లారు.
తెట్టు గ్రామపంచాయతీ పరిధిలో పింఛన్ల పంపిణీ సజావుగా సాగుతుంది...

ఎనర్జీ సెక్రటరీ వెంకటేష్‌ను సస్పెండ్ చేశాము

- కురబలకోట మండలం ఎంపీడీవో గంగయ్య

విశాలాంధ్ర-మదనపల్లె: కురబలకోట మండలం తెట్టు గ్రామపంచాయతీ పరిధిలో పింఛన్ల పంపిణీ సజావుగా సాగుతుందని ఎనర్జీ సెక్రటరీ గా పని చేస్తున్న వెంకటేశును సస్పెండ్ చేశామని కురబలకోట మండలం ఎంపీడీవో గంగయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కురబలకోట మండలం తెట్టు గ్రామపంచాయతీ సచివాలయంలో ఎనర్జీ సెక్రటరీగా పనిచేస్తున్న వెంకటేష్, పింఛన్ల పంపిణీకి సంబంధించిన కొంత నగదును తీసుకొని పారిపోయాడని, అతని మీద పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని తీసుకెళ్లిన నగదులో కొంత మొత్తాన్ని రికవరీ చేయడం జరిగిందని కురబలకోట మండలం ఎంపీడీవో ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మిగిలిన మొత్తాన్ని మంగళవారం రికవరీ చేయడం జరుగుతుందని పింఛన్ల పంపిణీలో ఎటువంటి సమస్య లేకుండా సజావుగా సాగుతుందని పేర్కొన్నారు.

రాను.. రానంటూనే...

- గంగమ్మ ఒడి చేరిన కృష్ణమ్మ
- నెరవేరనున్న రైతుల కల
- జలహారతికి ఏర్పాట్లు పూర్తి
- నేడు వైసిపి అధినేత జగన్ రాక

విశాలాంధ్ర-లింగాల: పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం అంబకపల్లె ప్రాంత రైతుల కల దశాబ్దకాలం తర్వాత నెరవేరనుంది. రాను రానంటూనే గంగమ్మ ఒడికి కృష్ణమ్మ చేరడంతో జలహారతి పట్టేందుకు వైసిపి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ నేపథ్యంలో మంగళవారం గంగమ్మ కుంట చెరువునకు వైసిపి అధినేత మంగళవారం అంబకపల్లెకు విచ్చేస్తున్నారు. ఆయన జలహారతి ఇవ్వనున్నట్లు వర్గీయులు వెల్లడించారు. ఒకప్పుడు పులివెందుల ప్రాంతం సాగునీటి రంగంలో చాలా వరకు వెనుకబడి ఉంది. వర్షం వస్తే తప్ప పంటలు పండించుకునే పరిస్థితి. వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు కరువును ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇలాంటి పరిణామాల నేపథ్యంలో ఈ ప్రాంత వాసి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టారు. కలిసొచ్చే కాలానికి నడిసొచ్చే కొడుకు పుడతారన్న చందంగా పులివెందుల ప్రాంత రైతులకు ఆశించిన ఫలితం దక్కింది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి కాగానే అన్ని రంగాలతో పాటు జలయజ్ఞం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో 2004-05 కాలంలో లింగాల కుడికాల్వను ఏర్పాటు చేశారు. పైడిపాలెం నుంచి ఎత్తిపోతల పథకాల ద్వారా చిత్రావతికి కృష్ణాజలాలు అందించి అటు నుంచి లింగాల, పులివెందుల, వేముల చెరువులకు నీరందించడం జలయజ్ఞం ప్రధాన లక్ష్యం. లింగాల కుడికాల్వ ద్వారా అందుబాటులో ఉన్న చెరువులకు నీరందించారు. కొండ ప్రాంతాల ఉన్న చెరువులకు నీరందించేందుకు చాలాకాలం పట్టింది. అంబకపల్లె సమీపంలో సుమారు 14ఎకరాల విస్తీర్ణంలో చెరువును ఏర్పాటు చేశారు. ఈ చెరువుకు ఎలాంటి ఆటంకాలు లేకపోవడంతో కృష్ణాజలాలు చేరాయి. వైఎస్ కుటుంబ సభ్యుల చొరవతోనే గంగమ్మకుంటకు కృష్ణాజలాలు వచ్చాయని వర్గీయులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఆయన గంగమ్మ కుంట వద్ద మాజీ ముఖ్యమంత్రి జగన్ చేతుల మీదుగా జలహారతి ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వర్గీయులు కోరారు.

సాధనతో అందమైన 'చేతిరాత'

విశాలాంధ్ర-కడప వైవీయూ: అందమైన అక్షరాలు చేతిరాతతోనే సాధ్యమని కడప మండల విద్యాశాఖాధికారి- 1 రఫీక్ అహ్మద్ పేర్కొన్నారు. సోమవారం కడప నగరం సాయిపేటలోని నగరపాలక 8వ వార్డు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో 'క్యాలీగ్రఫీ' ప్రత్యేక శిక్షణ శిబిరం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ మాట్లాడుతూ చూసిన వెంటనే ఆకట్టుకునేలా రాయడం కొంత మందికే సాధ్యమని, సాధన చేస్తే అందరికీ ముత్యాల్లాంటి అక్షరాలు రాయడం సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో హ్యాండ్ రైటింగ్ పై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. పాఠశాల కాంప్లెక్స్ చైర్ పర్సన్ కవితా సుధారాణి మాట్లాడుతూ ప్రాథమికస్థాయిలోనే హ్యాండ్ రైటింగ్‌పై దృష్టిసారిస్తే.. హైస్కూల్‌కు వచ్చేసరికి చక్కటి రాత విద్యార్థుల సొంతమవుతుందన్నారు. కార్యక్రమాన్ని పాఠశాల హెచ్ఎం దాది నాగరాజు సమన్వయం చేశారు. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్ పెర్సన్ రాధిక, ఉపాధ్యాయులు ప్రభుకుమార్, రేణుక, ఆసిఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు మంత్రి నారా లోకేష్ జిల్లా పర్యటన

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ మంగళవారం సెప్టెంబర్ 2 వతేదీన జిల్లాలో పర్యటించనున్నారు.సికె దిన్నె జమాలపల్లి గ్రామం నందు సెంట్రల్ స్మార్ట్ కిచెన్ ప్రారంభోత్సవంలో పాల్గొననున్నారు. అనంతరం పెండ్లిమర్రిలో గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న అనంతరం కొప్పర్తిలో ఇండస్ట్రియల్ హబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం సి కె దీన్ని మండలంలో బుగ్గేటి పల్లి గ్రామంలో పార్టీ క్యాడర్ మీటింగ్ లో పాల్గొంటారు.

షెడ్యూల్:
సెప్టెంబర్ 1వ తేదీన సోమవారం సాయంత్రం 6:30 గంటలకు విమానంలో బేగంపేట్ ఎయిర్పోర్ట్ నుండి బయలుదేరి సాయంత్రం 7:30 గంటలకు కడప ఎయిర్పోర్ట్ కు చేరుకుంటారు. కడప ఎయిర్పోర్ట్ నుండి 7:45 కు గంటలకు రోడ్డు మార్గంలో బయలుదేరి రాత్రి 8-15 కు సి కె దీన్నే మండలం బుగ్గలేటి పల్లి విలేజ్ కి చేరుకొని అక్కడే రాత్రి బస చేస్తారు. సెప్టెంబర్ 2 వతేదీన మంగళవారం ఉదయం 9:50 గంటలకు బుగ్గలేటిపల్లి విలేజ్ నుండి బయలుదేరి 10 గంటలకు సీకే దిన్నె మండలంలోని జమాలపల్లి విలేజ్ చేరుకుంటారు. అక్కడ 10 నుండి 10:45 గంటల వరకు సెంట్రల్ స్మార్ట్ కిచెన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. 10:45 కు జమాలపల్లి గ్రామం నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి 11:15 కు పెండ్లిమర్రి విలేజ్ చేరుకొని 11:15 నుండి 12 గంటల వరకు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 12 గంటలకు పెండ్లిమర్రి విలేజ్ నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి 12:25 కు కొప్పర్తి కి చేరుకుంటారు. మధ్యాహ్నం 12:25 నుండి 1:10 గంటల వరకు కొప్పర్తిలో ఇండస్ట్రియల్ హబ్ ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అనంతరం 1:10 గంటలకు కొప్పర్తి విలేజ్ నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి 1:30 గంటలకు బుగ్గలేటిపల్లి విలేజ్ చేరుకొని 2:00 గంటల నుండి 5:00 గంటల వరకు పార్టీ క్యాడర్ మీటింగ్ లో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 5:30 గంటలకు బుగ్గలేటి పల్లి విలేజ్ నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి 6 గంటలకు కడప ఎయిర్పోర్ట్ కు చేరుకొని 6:10 గంటలకు విజయవాడ బయలుదేరి వెళ్ళనున్నారు.

పట్టణంలో అభివృద్ధి కనిపించలేదా?

- వైసీపీకి కూటమి నేతల సూటి ప్రశ్న

విశాలాంధ్ర-యర్రగుంట్ల: గత ఐదేళ్ల వైసిపి హయాంలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోని ఎర్రగుంట్ల పట్టణం ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలనలో ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి చొరవతో అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతోందని కూటమి నేతలు గుర్తు చేశారు. స్థానిక కార్యాలయంలో సోమవారంఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ నాగరాజు, టిడిపి పట్టణ అధ్యక్షులు సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు కొండయ్య మాట్లాడుతూ ఒకటవ వార్డు ప్రకాష్ నగర్ కాలనీలో అభివృద్ధి పనులు జరగడంలేదని అక్కడి వైసీపీ నేతలు మాట్లాడడం దారుణం అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో నిద్రపోయారా అంటూ మండిపడ్డారు. గత ఐదేళ్లపాటు అభివృద్ధిపై నోరు మెదపని వైకాపా నాయకులు నేడు ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల్లో చెప్పిన మేరకు సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్‌గా అమలవుతున్నాయని గుర్తుచేశారు. వైసిపి నేతల హడావుడిని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. సంక్షేమం, మౌలిక వసతుల కల్పనకుపని చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలువాలని వారు కోరారు. సమావేశంలో కూటమి నేతలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదం.. వ్యక్తికి తీవ్ర గాయాలు

- తలకు గాయాలు
- ఆస్పత్రికి తరలింపు

విశాలాంధ్ర-అట్లూరు: బద్వేల్ -కడప ప్రధాన రహదారి రెడ్డిపల్లి బస్ షెల్టర్ సమీపంలో గోపాల్ స్వామి కొండ రోడ్డునుండి రెడ్డిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి ద్విచక్ర వాహనంలో అడ్డురాగా ఆ ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి రోడ్డుమీద క్రింద పడడంతో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి .కుంభగిరి ఎస్ వెంకటాపురం గ్రామ నివాసి సిరి బాబు (24) గా గుర్తించారు. వివరాల్లోకి వెళితే కుంభగిరి ఎస్ వెంకటాపురం గ్రామం ఉప్పుటూరు దళిత కాలనీకి చెందిన సిరి బాబు (చెవిటి మూగి) అను అతను కొండూరు గోపీనాథపురం గ్రామానికి చెందిన నర్సింహారెడ్డిలు క్షవరం చేపించుకునేందుకు అట్లూరుకి ద్విచక్ర వాహనంలో బయలుదేరారు మార్గమధ్యంలో రెడ్డిపల్లి గ్రామ సమీపంలో కొండ గోపాల స్వామి దారికి ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ద్విచక్ర వాహనం నుండి సిరి బాబు క్రింద పడడంతో చెవి నుంచి రక్తం కారుతూ తలకు తీవ్ర గాయాలు కాగా, నరసింహారెడ్డి (మూగి) ప్రమాదానికి గురి కాలేదు. ప్రమాదం జరిగిన సమాచారం అట్లూరు పోలీసులకు తెలియడంతో ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని క్షతగాత్రుడిని 108 వాహనంలో కడప రిమ్స్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మద్యంమత్తులో వ్యక్తిపై దాడి

విశాలాంధ్ర-పులివెందుల: మద్యంమత్తులో ఓ వ్యక్తిపై దాడి జరిగిన సంఘటన పులివెందుల పట్టణం పాత మార్కెట్ సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. దాడిలో గాయపడిన వ్యక్తి లింగాల మండలం బోనాలకు చెందిన కృష్ణయాదవ్‌గా పోలీసులు గుర్తించారు. తీవ్రంగా గాయపడిన కృష్ణయాదవ్‌ను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసినట్లుగా పలువురు అనుమానిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న డిఎస్పీ మురళీనాయక్, సిఐ రమణలు విచారణ చేపట్టారు. పాతకక్షలతో దాడి చేశారా లేక మద్యంమత్తులో దాడిచేశారా అన్న అంశాలపై పోలీసులు విచారిస్తున్నారు. మొత్తంమీద ఈ దాడి సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.